సూర్య
నేటి దినపత్రిక
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
శనివారం 17 ఫిబ్రవరి 2024 : పేజీలు 14

## కడప రాయుడి సన్నిధిలో... ఉపముఖ్యమంత్రి

### -వైభవంగా ప్రారంభమైన దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### -భక్తులను విశేషంగా ఆకట్టుకున్న రథోత్సవం



**కడప, మేజర్‌న్యూస్:** తిరుమల తొలి గడపగా ప్రసిద్ధిగాంచిన.. దేవుని కడప శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్ భాష సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని కడప శ్రీవెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవ పూజలు శుక్రవారం వైభవంగా ప్రారంబమయ్యాయి. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా మధ్యాహ్నం వైభవంగా నిర్వహించిన రథోత్సవ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్ భాష హాజరై పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి ఏడాది ఇక్కడ జరిగే బ్రహ్మోత్సవాలతో జిల్లా మిగతా 2లో

# అసైన్మెంటా... రాజకీయ సెటిల్మెంటా...





భూ దోపిడీలా మారిన భూ పంపిణీ,,,
సామాన్య ప్రజలు అర్హులు కారా?
నాయకులు ఇచ్చిన వారే అర్హులా?
నిబంధనలు పాటించని రెవెన్యూ అధికారులు,,,
భూ పంపిణీ అర్థమే మార్చేసిన నాయకులు,,,
గ్రామ సభలో లేకుండా అసైన్మెంట్,,,
పట్టించుకోని ఉన్నతాధికారులు,,,,
అధికారి పార్టీ నాయకులకు దోచి పెట్టేందుకే
భూ పంపిణీ అంటూ విమర్శలు,,,
కోర్టు మెట్లు ఎక్కుతున్న బాధితులు,,,

భూమిలేని పేదలకు భూమి అందించి వారికి భూ యజమానులుగా హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న భూ పంపిణీ కార్యక్రమం భూ దోపిడీలా తయారైందనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. అసైన్మెంట్ పొలిటికల్ సెటిల్మెంట్లుగా మారిందని, ఎవరికి నచ్చినట్లు వారు ఇష్టారాజ్యంగా అనర్హులను అర్హులుగా లబ్ధిదారులుగా తయారుచేసి విలువైన ప్రభుత్వ భూములను దోచుకునేందుకు పక్కా ప్రణాళికతో నాయకులు అధికారులపై ఒత్తిడి చేసి మరి తమకు కావలసిన వారికి భూములు అందేలా సరికొత్త రాజకీయ భూ దోపిడీకి తెర లేపారు. ప్రభుత్వం నుండి భూ పంపిణీ కార్యక్రమం అంటేనే సవాలక్ష నిబంధనలు, సభలు,సమావేశాలు ఉంటాయి. అయితే ఈసారి మాత్రం పేదల ఊసే లేకుండా నాయకులే లిస్ట్ తయారుచేసి తాము చెప్పిన వారే అర్హులంటూ అధికారులను ఉక్కిరిబిక్కిరి చేస్తూ బినామీల పేర్లతో ప్రభుత్వ భూములను భూ పంపిణీ పేరుతో కొల్లగొట్టేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్తున్నారు. మరి ప్రభుత్వం పేదల కోసం చేపట్టిన భూ పంపిణీ రాబందుల చేతిలో పడి అడ్డదారి పడుతుంటే ప్రభుత్వ లక్ష్యం ఎలా నెరవేరుతుందో అర్థం కాని పరిస్థితి,,,,

**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రభుత్వం అసైన్మెంట్ కమిటీ ద్వారా చేపట్టే భూ పంపిణీ కార్యక్రమం అర్హులైన భూమిలేని నిరుపేదలకు ఏమాత్రం లబ్ధి చేకూర్చేలా లేదని, అసలు భూ పంపిణీ లబ్ధిదారుల్లో 90 శాతం మంది భూ పంపిణీ అనర్హులని, అధికార పార్టీ నాయకులు బినామీల పేర్లతో విలువైన ప్రభుత్వ భూములను కాజేసేందుకు చేసిన అతి పెద్ద ప్రయత్నమే భూ పంపిణీ కార్యక్రమం అనే విమర్శలు భారీగా వినిపిస్తున్నాయి. ఈ విమర్శలకు బలం చేకూర్చేలా అనేక మండలాలలో జరిగిన భూ పంపిణీ లబ్ధిదారుల ఎంపిక చూస్తే విషయం ఇట్టే అర్థమవుతుంది. అసలు స్థానికంగా లేనివారు, భారీగా భూములు ఉన్నవారు, రాజకీయ నాయకులు ఇలా ఒకరే మితి అధికారం అడ్డం పెట్టుకొని ఎలా అవసరమైతే అలా భూ పంపిణీ పేరుతో అడ్డగోలుగా భూములు దోచేందుకు కొందరు నాయకులు ఇష్టారాజ్యంగా అనర్హులను లబ్ధిదారులుగా చేర్చి కోట్ల రూపాయల భూములను భూ పంపిణీ పేరుతో రాజమార్గం లోనే దో చేస్తున్నారు. దీనికి తోడు అధికారులు కూడా రాజకీయ ఒత్తిడితో ఏమి చేయలేక గ్రామ సభలు నిర్వహించకుండానే, అర్హుల జాబితాని వడపోత చేయకుండానే మిగతా 2లో

# ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ త్వరగా పూర్తి చేయాలి

### -కరువు మండలాలలో ఉపాధి హామీ పనులను విస్తృతంగా కల్పించాలి

### -కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

**అన్నమయ్య, మేజర్ న్యూస్:** జిల్లాలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్ అసైన్డ్ భూములు, మూడవ దశ రీ సర్వే, ఉపాధి హామీ, కరువు మండలాల్లో వేతన ఉత్పత్తి మరియు తాగునీరు సరఫరా, వైద్య ఆరోగ్యం కుటుంబ సంక్షేమంలో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ క్యాంపుల నిర్వహణ, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జెసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ కార్యక్రమాలను మరింత పటిష్టవంతంగా నిర్వహించి ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ఓపి సంఖ్యను పెంచాలన్నారు. ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారిని ఆరోగ్యశ్రీ కింద రెకమెండ్ చేయాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వాడాల్సిన మందుల వివరాలను జగనన్న ఆరోగ్య సురక్ష క్రింద ఆన్లైన్ లో అప్లోడ్ చేస్తే సదరు వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వమే ఉచితంగా మందులను నేరుగా ఇంటికి పంపుతుందని ఈ విషయంపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కంటి వెలుగు పథకంలో భాగంగా రెఫరల్ చేయబడిన వారికి అద్దాల పంపిణీ వందశాతం పూర్తి చేయాలన్నారు. నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం మిగతా 2లో



### రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శన అడ్డుకోవడం

# పిరికిపంద చర్య

### -టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజధాని ఫైల్స్ సినిమా ప్రదర్శనను జగన్ రెడ్డి అడ్డుకోవడం పిరికిపంద చర్య అని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు శుక్రవారం నాడు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపక్షంలో ఉన్నప్పుడు రాజధాని ఏర్పాటును స్వాగతిస్తున్నాని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో డ్రామాలు ఆడింది వాస్తవం కాదా.? 276 మంది రైతులను పెట్టుకుని, వేలమంది రైతు కుటుంబాలను రోడ్డున పడేసింది నిజం కాదా.? సామాజిక బాధ్యతతో వాస్తవాలను సినిమాగా తీస్తే తప్పెలా అవుతుంది? మీరు చేసిందే కదా వాళ్లు చూపించింది.. మరి ఉలుకెందుకు? మొన్నటి వరకూ మూడు రాజధానులు అన్నారు. ఇప్పుడు ఉమ్మడి రాజధాని అంటున్నారు. తన రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రయోజనాలను జగన్ రెడ్డి తాకట్టు పెడుతున్నారు. ఐదేళ్ల పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇంకెన్ని నాటకాలు ఆడతారు? సినిమాలో ఎవరికీ కించపరిచేలా సన్నివేశాలు లేవు. కేవలం రాజధాని రైతుల ఆవేదనను మిగతా 2లో

# రాచపల్లి వంతెన సమస్యను ఎంపీ, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన గ్రామస్తులు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని రాచపల్లి గ్రామస్తులు రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కలిసి రాచపల్లి కొత్తపల్లి మధ్యలో బ్రిడ్జి నిర్మాణానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది .వర్షాకాలం ఎల్లమ్మ రాజు చెరువు అలుగు పొల్లినప్పుడు ఈ ప్రాంతంలోని తాత్కాలిక బ్రిడ్జిలు నిర్మించిన అవన్నీ కూడా ప్రయోజనము లేక పూర్తిగా కోట్టుకపోతున్నాయి. దాదాపు పది పదిహేను రోజులపాటు మేము మండల కేంద్రమైన చిట్వేలికి రావాలి అంటే 15 కిలోమీటర్లు దూరము ప్రయాణించి రావాల్సి వస్తున్నది.గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన మిథున్ రెడ్డి ,కొరముట్ల శ్రీనివాసులు కచ్చితంగా ఆ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని నిర్మాణానికి కృషి చేస్తామని గ్రామస్తులకు హామీ ఇవ్వడంతో పాటు గ్రామంలో ఉన్న సమస్యలు అన్నింటిపై కూడా సత్వర చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. గ్రామంలో నీటి సమస్య గురించి తెలియజేసినప్పుడు కచ్చితంగా ఆ సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు మండల వైసీపీ యువ నాయకుడు దక్షిరాజు గిరిబాబు రాజు ఆధ్వర్యంలో రాచపల్లి గ్రామ సమస్యలపై గ్రామస్తులందరూ సుదీర్ఘంగా చర్చించారు. గ్రామస్తులు నరసింహ రాజు ,మురళీ రాజు, ఈశ్వర్ రాజు, వెంకటరమరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొనడం జరిగింది .

# రాచమల్లు భూమి స్వాహా చేయలేదు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రాచమల్లు ఏ భూమిని స్వాహా చేయలేదని, ప్రజల కోసం సౌకర్యం చేస్తారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వరదరాజులరెడ్డి దురాశ, దురాలోచనలకు పరాకష్ట తాను చెన్నకేశవస్వామి దేవుని మాన్యం స్వాహా చేశానని చెప్పడం అన్నారు. ఈ స్థలంలో గతంలో కంపచెట్లు వుండి, పందులు, పాములు, దోమలకు నిలయంగా వుంటే, ఈ దారి గుండా స్కూల్ కు వెళ్లే పిల్లలకు, స్థానికులకు ఇబ్బంది కలగకూడదనే ఆలోచనతో తానే ఆలయ ఈఓను ఈ భూమిని శుభ్రం చేయించి కంచె వేయాలని కోరగా వారు స్పందించని పక్షంలో తానే స్వయంగా ఆ పనులతో పాటు గ్రావెల్ రోడ్డు 2 లక్షల 90వేలతో ఏర్పాటు చేశానని వివరించారు. గతంలో ఇదే భూమిని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అల్లుడు రామచంద్రారెడ్డి, పాణ్యం సుబ్బారాయుడు స్వాహా చేసేందుకు విఫలయత్నం చేశారన్నారు. కాజేయాలని చూసిన వారే ఈ భూమిని పరిరక్షణ కోసం ధర్నా అంటే విడ్డూరంగా వుందన్నారు. ఈ భూమిని గతంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అల్లుడు రామచంద్రారెడ్డి, పాణ్యం సుబ్బారాయుడు స్వాహా చేసేందుకు విఫలయత్నం చేశారని స్థానికులు కూడా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఎంపిపి శేఖర్ యాదవ్, కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, నాయకులు కల్లూరు నాగేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు ప్రాముఖ్యత ఇవ్వాలని వినతి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** నియోజకవర్గం లో శాంతి భద్రతలకు ప్రాముఖ్యత ఇవ్వాలని డిఎస్పీ యశ్వంత్ ను హ్యూమన్ రైస్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు గురుమూర్తి యాదవ్ అన్నారు. శుక్రవారం డిఎస్పి యశ్వంత్ ను హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజక వర్గస్థాయి ప్రతినిధుల బృందం కలిశారు. అనంతరం వారు డిఎస్పీతో హ్యూమన్ రైట్స్ పై మాట్లాడటం జరిగింది. తర్వాత డిఎస్పి యశ్వంత్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు మరియు పేదలకు పోలీసు శాఖ, న్యాయశాఖ నుంచి న్యాయం జరగడానికి హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుల సహకారం ఎంతో అవసరం అవుతుందని, అలాగే ప్రజల వద్దకు, బాధితుల వద్దకు వెళ్లి నేరుగా వారి సమస్యలు తెలుసుకుని వాటిని పోలీసులతో అధికారులతో వివరించేందుకు హ్యూమన్ రైట్స్ విభాగం ఎంతో సహాయ పడుతుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅధ్యక్షుడు గురుమూర్తి యాదవ్, ఉభయ రాష్ట్రాల లీగల్ సెల్ వైస్ చైర్మన్ కుంటుమల్ల రామ్మోహన్, స్టేట్ పబ్లిక్ అడ్మినిస్ట్రేటివ్ చైర్మన్ దంపెట్ల శివ నారాయణ, రాష్ట్ర లీగల్ సెల్ వైస్ చైర్మన్ కొత్తమాస్ భాస్కర్ బాబు, జమ్మలమడుగు ఎస్సీ సెల్ చైర్మన్ దారా ఓబులేసు, జమ్మలమడుగు కార్యదర్శి హుస్సేన్ టైగర్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ త్వరగా పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)** చేయాలని, జిల్లాలో టాస్క్ ఫోర్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. రెవిన్యూ అంశంలో భాగంగా చుక్కల భూములు, ఇనాం భూములను మార్గదర్శకాల మేరకు పరిష్కరించాలన్నారు. ఈ అంశంలో పెండింగ్ పనిని త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మూడవ దశ రీ సర్వేలో సుమారు 20 వేల పైగా ఎకరాలు సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇల్లు అంశంలో భాగంగా ప్రతి సచివాలయంలో రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. పంచాయతీ సెక్రెటరీలు రిజిస్ట్రేషన్ పటిష్టంగా నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా అంశంపై సిపిడబ్ల్యూ పథకం అమలలో ఎటువంటి లోటుపాట్లు ఉండరాదని వ్యవస్థను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఆయా శాఖలు ప్రభుత్వ పథకాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పిరికిపంద చర్య

**(మొదటి పేజీ తరువాయి)** మాత్రమే చూపించే ప్రయత్నం చేశారు. దానికే తాడేపల్లి ప్యాలెస్ వణికిపోతోంది.లిరాజధాని ఫైల్స్ సినిమా చూస్తే తనను ప్రజలు ఛీ కొడతారని జగన్ రెడ్డి రెడ్డి భయపడ్డారు. ప్రదర్శనను అడ్డుకున్న జగన్ రెడ్డి ఐదేళ్ల తన చెత్త పాలనపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను ఆపగలరా.? ఎన్ని జిమ్మిక్కులు చేసిన, ఎన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో జగన్ రెడ్డి ఓడిపోవడం ఖాయం. తెలుగుదేశం - జనసేన కూటమి గెలుపు ఖాయం అని జోష్యం చెప్పారు.

# అసైన్మెంటా రాజకీయ సెటిల్మెంటా,,,

**(మొదటి పేజీ తరువాయి)** నాయకులు ఇచ్చిన లిస్టును లబ్ధిదారులుగా తయారు చేసి భూ పంపిణీకి అర్హులుగా నిర్ధారిస్తున్నారు. మరి ప్రభుత్వం భూ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది అధికార పార్టీ నాయకులకా లేక పేద ప్రజలకు అర్థం కాలేదు కానీ ప్రభుత్వ ఆలోచన మంచిదే అయినా స్థానిక నాయకుల అత్యాశ, ఎమ్మెల్యేల ప్రోత్సాహం రానున్న ఎన్నికల్లో కచ్చితంగా ప్రభావం చూపుతోందని పలువురు తెలియజేస్తున్నారు. భూమి లేని నిరుపేదలకు భూమి అందిస్తే భూ యజమాని అవుతాడని , ప్రభుత్వానికి కూడా మంచి పేరుతో పాటు రాబోయే ఎన్నికల్లో ఓట్లు పడే అవకాశం ఉంటుందని, అలా కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించి నిబంధనలకు నీళ్లు వదిలి వ్యవహరిస్తే మాత్రం పేద ప్రజల మనసులో చెడు అభిప్రాయం ఏర్పడే అవకాశం మెండుగా ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అసైడ్ న్మెంట్ కమిటీ ద్వారా భూ పంపిణీని పారదర్శకంగా నిర్వహిస్తే మేలు జరుగుతుందని పలువురు తెలియజేస్తున్నారు.

**గ్రామ సభలు ఎక్కడ?**

సామాన్యంగా భూ పంపిణీ కార్యక్రమం జరుగుతుందంటే ఆయా పంచాయతీలకు సంబంధించి అర్హుల జాబితాతో గ్రామ సభ నిర్వహించి, గ్రామంలో వీరు భూ పంపిణీకి అర్హులా కాదా అని ప్రజల సమక్షంలోనే నిర్ధారించేవారు. అయితే ఇప్పుడు జరుగుతున్న భూ పంపిణీ లో మాత్రం ఇలాంటివి ఏమీ కనిపించవు. మరి అధికారులకి ప్రభుత్వం నుండి ఈసారి భూ పంపిణీ కార్యక్రమం ఇలాగే నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించమని ఆదేశాలు ఉన్నాయో లేక స్థానిక నాయకుల ఒత్తిడికి తట్టుకోలేక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు కానీ అసైడ్ న్మెంట్ భూ పంపిణీ లబ్ధిదారులు ఎంపిక చూస్తుంటే ఇది భూదోపిడి లాగే కనిపిస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు.

**కోర్టు మెట్లు ఎక్కుతున్న బాధితులు,,,**

తమ గ్రామాలలో ఇతర ప్రాంతాల వ్యక్తులకు భూ పంపిణీ చేసేందుకు లబ్ధిదారులుగా ఎంపిక చేశారని, అలాగే అనర్హులకు కూడా అర్హులుగా తప్పుడు జాబితా తయారుచేసి భూములు దోచుకునేందుకు సిద్ధమయ్యారంటూ పలువురు హైకోర్టు మెట్లు ఎక్కుతూ వారి వారి గ్రామాలకు సంబంధించి భూ పంపిణీ జరగకుండా స్టేలు తెచ్చుకుంటున్నారు. మరి ఇది ఎందుకు అంటే ఎవరికీ తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములను ప్రభుత్వ ఆదేశాలను అడ్డం పెట్టుకుని, అధికారులపై ఒత్తిడి తెచ్చి దోచుకునేందుకు సిద్ధమైన వారి ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకే తాము కోర్టు మెట్లు ఎక్కామని పలువురు బాధితులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా అసైన్మెంట్ అన్నీ ఉన్న వారికే అనుకూలంగా ఉందని సమాచారం.

# విజయవంతంగా జెవివి సైన్స్ కళాజాత



**బద్వేల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సైన్స్ కళాయాత్ర లో భాగంగా వైఎస్ఆర్ జిల్లా, బద్వేల్ బాలుర ఉన్నత పాఠశాల నందు శుక్రవారం ఉత్సాహబరితంగా, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే విధంగా కళాకారులు వివిధ కళా రూపాల ద్వారా అద్భుతంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైన్సు పట్ల ఆసక్తిని పెంచుకొని తద్వారా ప్రజలకు అవసరాలైనటువంటి అనేక వసతులు సమకూర్చడానికి ప్రయోగాలు చేయాలని కోరారు. రాష్ట్ర నాయకులు మురళీధర్ మాట్లాడుతూ ప్రశ్నించడం ద్వారానే సమాజం మార్పు చెందుతుందని తెలియజేశారు. బద్వేలు పట్టనం లోని ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు.మరో ప్రముఖ వైద్యులు డాక్టర్ హరి కిరణ్ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక అనేక మంచి సామాజిక కార్యక్రమాలు చేస్తుంటుందని శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుతూ కార్యక్రమాలు చేపట్టడం దేశఅభివృద్ధికి బాటలువేస్తుందని తెలియజేశారు. జిల్లా గౌరవ సలహాదారు చింతంరెడ్డి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ “దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్” అనే గురజాడ మాటలను ఉటంకిస్తూ.. మనిషి అంటే మనిషీ, తన చుట్టూ ఉన్న సమస్త జీవరాసులు ప్రకృతి సంపదనంతా కాపాడగలిగే ఆలోచన చేయడం ఒక మనిషికి మాత్రమే సాధ్యమవుతుందని గురజాడ గారి భావనన్నారు.ఏ.డి. దేవదత్తం మాట్లాడుతూ విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్ ను పెంపొందించాలని ఒకపక్క రాజ్యాంగం చెబుతుంటే మరోప్రక్క అశాస్త్రీయ మూఢ విశ్వాసాలను ప్రోత్సహిస్తూ కొన్ని శక్తులు సమాజ తిరోగమనానికి పూనుకోవడం బాధాకరమని తెలిపారు. శ్రీరాములు చేసిన మ్యాజిక్ ప్రదర్శన మూఢనమ్మకాల నిర్మూలనకై వేసిన నాటికలు, విద్య ప్రాధాన్యతను తెలుపుతూ పాడిన గీతాలు సవభికులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులను ఉత్సాహపరిచాయి. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి బాలబయన్న, జెవివినాయకులు త్రిమూర్తులు, జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు,మాదన విజయ్ కుమార్, నజీమ్ భాష, జయ సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, శివప్రసాద్, ఉపాధ్యాయులు రమేష్ రాజా, రామ్మోహన్ బాబు, కరిముల్లా, సుధా కర్ రెడ్డి, జకరయ్య, వెంకటసుబ్బయ్య, నారాయణ, రాజ్ కుమార్ రెడ్డి, నరసింహారెడ్డి, దేవానందం, నాగేశ్వరరావు, భాష, కొండయ్య, బాలయ్య, కరుణాకర్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కడప రాయుడి సన్నిధిలో... ఉపముఖ్యమంత్రి

**(మొదటి పేజీ తరువాయి)** కీర్తి నలుమూలల వ్యాపిస్తుందన్నారు. పండుగలు, ఉత్సవాలు, మన సంస్కృతి సంప్రదయాలను నలుదిక్కులా పరిమళింపజేస్తాయన్నారు.ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ తోపాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, కార్పొరేటర్లు షేక్ మొహమ్మద్ షఫీ, సుదర్శన్ రెడ్డి, బంగారు రాజా, నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జయ చంద్రారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, రామకృష్ణ అర్జున్, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





## సిమెంట్ రోడ్డు పనుల్లో గోల్ మాల్ గోవిందం..



**వీరాపునాయునిపల్లి మేజర్ న్యూస్:** వీరాపునాయునిపల్లి మండలంలో నాసిరకంమ్ సిమెంట్ రోడ్లు మండలంలోని గార్లమిట్ట పల్లి గ్రాముంలో ఇరవై లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్ నందు 20ఎంఎం కంకర వాడాల్సిఉంటే 40ఎంఎం కంకరతో రోడ్డు పనులు ఓపిసి 53గ్రేడ్ సిమెంట్ బదులు, శ్రీచెక్రా పిపిసి 30%ఫ్లాయాష్ 40గ్రేడ్ నాసిరకం సిమెంట్ కలిపి రోడ్డు వేయడ కాంట్రాక్టర్ తో చేయి కలిపి దగ్గరుండి పని చేయిస్తున్న ఏఈ మల్లారెడ్డి ప్రభుత్వ సొమ్ముకు గండికోడుతున్న ఏఈ మల్లారెడ్డి, కాంట్రాక్టర్ నాసిరకం మెటీరియల్ వాడకం వల్ల లక్షల్లో లాభాలు పొందుతూ అవినీతికి పాల్పడుతున్న ఏఈపైన, కాంట్రాక్టర్ పైన సమగ్ర విచారణ చెయ్యాలంటూ గ్రామ ప్రజలు తెలిపారు.

## 2వ విడత జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** 2వ విడత జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఎంఐజిని సద్వినియోగం చేసుకోవాలని కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ వై. ఓ. నందన్ తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఆయన, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున విలేఖరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపాలిటీ సమీపంలో గోపవరం వద్ద దాదాపు 45 ఎకరాలలో అత్యాధునిక ఇన్ఫ్రాస్ట్రక్చర్ కలిగి అన్ని మౌలిక సదుపాయాలతో పాటు, గ్రీనరీతో ఏర్పాటు చేసిన జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఎంఐజి ప్రయోజనకరమన్నారు. మొదటి విడతలో 202 మంది లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయించగా, మిగిలిన 282 ఫ్లాట్లకు ఈ నెల 25వ తేదీ లోపు వెబ్సైట్ ద్వారా ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు 10 శాతం, ఫించనర్లకు 5 శాతం రిజర్వేషన్ కలదని తెలిపారు. బ్యాంక్ లోన్ తో పాటు వివాదాలకు అవకాశం లేని ఈ భూమిని పొందేందుకు మొదట ప్రొద్దుటూరు వారికి, తర్వాత జిల్లా ప్రజలకు, ఆపై రాష్ట్రంలో వారికి అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు పాల్గొన్నారు.

## నిరుపేద ప్రజలకు వరం ఆరోగ్య సురక్ష

### -ఎంపిడిఓ ఉమామహేశ్వరరావు

**సిద్దవటం మేజర్ న్యూస్:** నిరుపేద ప్రజలకు ఆరోగ్య సురక్ష వరం లాంటిదని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు తెలిపారు. మండలంలోని టక్కోలు గ్రామ సచివాలయం ఆవరణలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ టక్కోలు, లింగంపల్లి కడపాయపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. రోగులను పరీక్షించి డాక్టర్లు ఉచితంగా మందులు పంపిణీ చేశారన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివయ్య, సర్పంచులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయుల 553 జయంతి ముగింపు వేడుకలు

**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అధ్యక్షులు తుపాకుల రాఘవేంద్ర ఆధ్వర్యంలో సింహాద్రిపురం శ్రీకృష్ణదేవరాయుల 553 జయంతి ముగింపు వేడుకలు శుక్రవారం సింహాద్రిపురం మండలంలో బొడ్డయ్యపాలెం ప్రాంగణంలో ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమాల్లో బాగా ముందుగా శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పాలాభిషేకం, పూలమాలలు వేసి బలిజ సంఘీయులు ఆ మహనీయుని స్మృతికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం అధ్యక్షుడు తుపాకుల రాఘవేంద్ర మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవ రాయలు విజయనగర సామ్రాజ్య చక్రవర్తి, తెలుగు ప్రబంధ కవి, సాహితీ సమరాంగణ సార్వభౌమునిగా ప్రఖ్యాతుడు."దేశభాషలందు తెలుగు లెస్స" అంటూ తెలుగు భాష జాతి వైభవాన్ని ప్రపంచం నలుమూలలకు తెలియజేసిన విజయనగర సామ్రాజ్య మహా చక్రవర్తి ఆముక్త మాల్యద గ్రంధాన్ని రచించిన శ్రీ కృష్ణ దేవరాయలు, విజయనగర సామ్రాజ్యం అత్యున్నత స్థితికి చేరుకుందన్నారు దక్షిణ భారతదేశంలోని పాలించిన గొప్ప చక్రవర్తిలో శ్రీకృష్ణదేవరాయలు గారు ఒక్కడిగా పేరు గాంచారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఇండ్ల రామకృష్ణ, తుపాకుల శ్రీనివాసులు, టిరాజులు, సాంబశివుడు, ఆవుల గోపాలు, తుపాకుల రమణ, ఆకుల రామాంజనేయులు, డాక్టర్ సాయి, ఇండ్ల కుమారు, బలిజ సంఘీయులు పాల్గొన్నారు.



## టిడిపి ఒకసారి అవకాశం కల్పించండి..అభివృద్ధి చేసి చూపిస్తాం



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** ఒకసారి తెలుగుదేశం పార్టీకి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని భూపేష్ రెడ్డి తల్లి సరస్వతి భార్య జ్యోతి అమ్మలు తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండలం రామచంద్రాయపల్లె, మద్దిరెడ్డిపల్లె, గ్రామలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి సరస్వతమ్మ, భార్య జ్యోతమ్మ,ఈ సందర్భంగా సరస్వతమ్మ మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు.మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు.ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతితల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమంది ని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు,ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి, సూర్య పెద్దిరాజు, కొండయ్య,, దస్తగిరమ్మ, సరస్వతి, నారాయణమ్మ, సుగుణ, అంకాల్, వెంకటకృష్ణ, నాగార్జున, గంగరాజు,బాలి, దాసి, సుబ్బయ్య, ఓబులేసు, అశోక్, రాజేష్, బాబు, సుబ్బరాయుడులక్ష్మీనారాయణ,నాగార్జున అచారి,వెంకటన్న,శ్రీను, ప్రతాప్ రెడ్డి, రామచంద్రారెడ్డి, గంగాధర్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, వెంకట ప్రసాద్, నరసయ్య, మునిరత్నం, బాలరాజు, సుబ్బన్న, గురువయ్య, నాగేష్, రాజా, ఎర్రన్న, సూర్యనారాయణ, శ్రీనివాసులు రెడ్డి, మహేష్, పుల్లయ్య, బాల సుబ్బరాయుడు,జాషువ, మోహన్,రమేష్,గోపాల్, రవి, ఓబులేసు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, దేవగుడికుటుంబ అభిమానులు, పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఆర్.జె.డి.ని కలిసిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు

**రాయచోటి, మేజర్ న్యూస్:**నూతనంగా ఆర్.జె.డి. గా పదోన్నతి పొంది ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన వై. రాఘవ రెడ్డి ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి, సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, జిల్లా మైనార్టీ కన్వీనర్ మున్వర్ భాషలు పూల బొకే ఇచ్చి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉర్దూ ఉపాధ్యాయుడు ముల్వర్ భాష పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఎదుర్కొంటున్న సమస్యలను, విద్యాబోధనలో జరుగుతున్న ఇబ్బందులను ఆర్జెడి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్జెడి సానుకూలంగా స్పందించారు. ఆర్జెడిని మర్యాదపూర్వకంగా కలిసిన



వారిలో ఎస్టియు నాయకులు రామాంజులు గోపి కృష్ణ, అంజాద్ భాష, జగదీష్, మండిపల్లి భాస్కర్ రెడ్డి, వై.వెంకట్రాంరెడ్డి , సాదు మనోహర్ రెడ్డి, సయ్యద్ సునీల్ ,రీజినల్ కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి ఉన్నారు.

## రాప్తాడు సభకు సిద్ధం అంటున్న యువకులు



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణంలో రాప్తాడు "సిద్ధం" బహిరంగ సభకు సన్నద్ధమవుతున్న 4వ వార్డ్ కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ మరియు గాంధీ నగర్ యువకులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సిద్ధమని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా రాప్తాడు నియోజ కవర్గంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్" రెడ్డి పాల్గొంటున్న బహిరంగ సభకు కడప పార్లమెంటు సభ్యుడు వై ఎస్ అవినాష్ రెడ్డి నాయకత్వంలో పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్" మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో "సిద్ధం" సభకు తరలి వెళ్లేం దుకు నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చేందుకు సిద్ధమవుతున్నారని వైయస్సార్ సిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్నపల్లి కిరణ్ మరియు గాంధీనగర్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రత ముద్దు -వేగం వద్దు : మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్

**పులివెందుల మేజర్ న్యూస్:** వేగానికి ప్రాధాన్యత ఇవ్వకుండా భద్రత ప్రమాణాలు ప్రామాణికంగా పాటించడమే డ్రైవర్ల ముందున్న ప్రధాన లక్ష్యమని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. 35వ జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా పులివెందులలోని ఆర్టీవో కార్యాలయం నందు గూడ్స్ డ్రైవర్లకు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు వాటిలో భాగంగా రహదారి నియమాలను పాటించడం ,మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించవలెనని ప్రతి ఒక్కరూ వేగానికి ప్రాధాన్యత ఇవ్వకుండా వారి వారి గమ్యస్థానాలు సురక్షితంగా చేరేందుకు అనువైన పద్ధతులను అవలంబించాలని, డ్రైవింగ్ నైపుణ్యాలు పూర్తిస్థాయిలో కలిగి ఉండాలని సూచనలు సలహాలు అందించారు ఈ కార్యక్రమంలో డ్రైవర్లు మోటార్ వెహికల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## దాడికి పాల్పడ్డ వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని మద్దినాయునిపల్లి పంచాయతీ, దాసిరెడ్డిగారిపల్లికి చెందిన వెంకటరమణ భార్య ధనలక్ష్మి(28) దాసిరెడ్డిగారిపల్లెకు చెందిన తులసిరెడ్డి పొలంలోని చింతచెట్ల కింద గాలికి రాలిన చింత కాయలను ఏరుకోవడానికి ధనలక్ష్మి వెళ్ళింది. తోటలో కాయలు ఏరుతున్న మహిళపై తులసిరెడ్డి అడ్డుకొని తన తోటలో కాయలు ఏరడానికి లేదని గొడవపడ్డాడు. గాలికి రాలిన కాయలు ఏరుకుంటున్నానని చెప్పడంతో ఆగ్రహించి పక్కనే ఉన్న కర్రతో విక్షతణ రహితంగా ధనలక్ష్మిపై దాడి చేశాడు.ఈ దాడిలో ఆమె చేయి విరిగి తీవ్రంగా గాయపడింది. కుటుంబీకులు బాధితురాలని వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సల అనంతరం జరిగిన ఘటనపై ములకలచెరువు పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఏఎస్ఐ నజీర్ భాష నిందితుడు తులసిరెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే రాచమల్లు భూదాహానికి దేవుడి భూములు సైతం స్వాహా



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే రాచమల్లు భూదాహానికి దేవుడి భూములు సైతం స్వాహా అయ్యాయని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే అక్రమ అవినీతి భూదాహాలకు నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రొద్దుటూరు ప్రజల ఆస్తులను కాపాడుకోవాలంటూ స్ధానిక నెహ్రూరోడ్డులోని కార్యాలయం నుండి గాంధీరోడ్డు టీబీరోడ్డు శివాలయంరోడ్డు మీదుగా ర్యాలిగావెళ్లి తహశీల్దార్ కార్యాలయం దగ్గరకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాలని తహశీల్దారుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నాయకులు నంద్యాల కొండారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, గ్రామవార్డు స్ధాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల సమరానికి వైసీపీ శ్రేణులను సమాయత్తం చేసేందుకే సిద్ధం సభలు

**- 18వ తేదీన రాప్తాడు సిద్ధం సభను జయప్రదం చేయండి**

**- వైకాపా ముఖ్య నేతల పిలుపు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** త్వరలో జరుగబోవు ఎన్నికల సమరానికి వైయస్సార్సీపి శ్రేణులను సమాయత్తం చేసేందుకే సిద్ధం సభలు నిర్వహిస్తున్నట్లు,ఈ నెల 18వ తేదీన అనంతపురం జిల్లా రాప్తాడులో తలపెట్టిన సిద్ధం బహిరంగ సభను జయప్రదం చేయాలని వైఎస్ఆర్సిపి నేతలు పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక మదనపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశానికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్సీ మరియు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి,ఏపీఎండిసి చైర్ పర్సన్ షమిమ్ అస్లాం,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం,జడ్పిటిసిఉదయ్ కుమార్,సర్పంచులు కరుణాకర్ రెడ్డి,ఆనంద పార్ధసారథి,సుబ్రహ్మణ్యం,మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,కౌన్సిలర్లు బి.ఏ.ఖాజా,ఇర్ఫాన్ ఖాన్,ఇర్ఫాన్,రఫీక్ అహ్మద్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న ఎన్నికల యుద్దానికి సిద్ధం చేయడానికే సిద్ధం బహిరంగ సభ ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులను సమాయత్తం చేయనున్నట్లు స్పష్టం చేశారు.అదేవిధంగా ఇదే బహిరంగ సభలో 2024 ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించనున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే ముఖ్యమంత్రి అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల నగారా మ్రోగిస్తే ప్రతిపక్షాలు అభ్యర్థులను ఎంపిక చేయడంలో సిద్ధంగా లేక పారిపోయాయని విమర్శించారు.ప్రతి ఇంటికి మేలు జరిగింటే లబ్ధి పొంది ఉంటేనే ఓటు వేయమని అడుగుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కితాబునిచ్చారు.సిద్ధం సభకు వెళ్లడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని 18వ తేదీ ఉదయం ప్రతి గ్రామానికి బస్సులు చేరుకుంటాయని వెంటనే బయలుదేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.రాయలసీమకు మేలు జరిగిందంటే అది కేవలం వైఎస్ కుటుంబం చొరవేనని గుర్తు చేశారు.ఆంధ్రప్రదేశ్ లో జరిగే సార్వత్రిక ఎన్నికల యుద్ధంలో అనుసరించాల్సిన వ్యూహాలపై ముఖ్యమంత్రి సందేశాన్ని ఆలకించి ప్రతి ఒక్కరూ పార్టీ సైనికులై ఎన్నికలను ఎదుర్కొనడానికి సిద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూర్య నమస్కారాలతో సంపూర్ణ ఆరోగ్యం

**- ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా**



**వేంపల్లె మేజర్ న్యూస్:** నిత్యం యోగా, వ్యాయామం, సూర్య నమస్కారాలతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా స్పష్టం చేశారు. శుక్రవారం ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో రథ సప్తమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ఆ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రతినిత్యం వ్యాయామం చేయాలన్నారు. వైద్యశాస్త్రంలో వ్యాయామానికి ప్రత్యేకస్థానం, ప్రాధాన్యత ఉందన్నారు. మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు యోగా ఉపకరిస్తుందన్నారు. మనస్సు లగ్నం చేసుకునేందుకు యోగా, సూర్య నమస్కారాలు దోహదపడుతాయని తెలిపారు. అలాగే ఆరోగ్య నియమాలపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ ఓఎస్డీ వైఎస్ గంగిరెడ్డి, పరిపాలనాధికారి రామగోపాల్ రెడ్డి, అకాడమిక్ డీన్ రత్నకుమారి, స్టూడెంట్ వెల్ఫేర్ ఇమ్రాన్ షరీఫ్, క్రీడా డైరెక్టర్ షంషాద్ బేగం, కూచిపూడి శిక్షకుడు మోహిద్దీన్ ఖాన్, యోగా శిక్షకులు అశోక్, లక్ష్మిభారతీ తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి పంచలోహ పాదుకలు వితరణ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం కదిరి రోడ్డు నందు వెలసిన శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయానికి పంచలోహ పాదుకలను అఖిల భారత విశ్వకర్మ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు,వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయ ఉపకార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి బహుకరించడం జరిగింది.శుక్రవారం స్వస్తి శ్రీశోభకృతునామ సంవత్సరం మాఘమాస శుద్ధ సప్తమి రథసప్తమి రోజున ఆలయంలో కుటుంబ సమేతంగా హాజరై ఆలయ ప్రధాన అర్చకులు బ్రాహ్మయ్యచారి పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దిమ్మెపైన భక్తి శ్రద్దలతో పంచలోహ పాదుకలు ప్రతిష్ఠాపన మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.అదేవిధంగా ఆలయం ముందు భాగంలో కాలువ నిర్మాణ పనులు జరిగిన నేపథ్యంలో ఆలయం ముందు భాగంలో దెబ్బతిన్న పనులకు అప్పినపల్లి భాస్కరాచారి సొంత నిధులతో మరమ్మత్తు పనులు పూర్తి చేశారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ స్వామివారి కృపాకటాక్షంతోనే తాను పంచలోహ పాదుకలు అందజేయడం జరిగిందన్నారు.ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా ఆలయ అర్చకులు అయనతో పాటు వారి కుటుంబ సభ్యులకు వేద మంత్రాల నడుమ ఆశీర్వదించారు.అలాగే తీర్ధ ప్రసాదాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు,స్వర్ణకారులు,విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

# పీలేరు ఎన్నికల ఉప తహసీల్దారుగా సుబ్రహ్మణ్యం



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు నియోజకవర్గం ఎన్నికల ఉప తాశిల్దారుగా సుబ్రహ్మణ్యం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరలో ఇతను పీలేరు మండల రీ సర్వే ఉప తాశిల్దార్ గా ఉన్నారు. ఆరు నెలలకు ఎన్నికల ఉపతాహశిల్దారుగా ఉన్న కిరణ్ బదిలీపై వెళ్లారు. అప్పటినుండి ఇప్పటివరకు ఆ స్థానంలో ఎవరిని నియమించలేదు. రెండు నెలల లోపల సార్వత్రిక ఎన్నికలు రానున్నాయి. జిల్లా పాలన అధికారి చొరవ తీసుకొని సుబ్రహ్మణ్యం ను పీలేరు నియోజకవర్గ ఎన్నికల ఉప తాశిల్దారుగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయం ఆసన్నమైందని తాను ప్రతినిత్యం కార్యాలయంలో ఉంటూ ఓటర్ల జాబితా తెలుసుకొనుటకు కార్యాలయానికి వచ్చే వారిని ఎల్లవేళలా సహకరిస్తారని ఆయన తెలిపారు.

# రామేశ్వరం ప్రాంతంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటి

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** ప్రొద్దుటూరు మునిసిపాలిటీ 27వార్డ్ వసంతపేట రామేశ్వరం మోరీల ప్రాంతం, చర్చి వీధులలో లో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను టిడిపి ఇంచార్జి డా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రజలకు ఇంటింటికి వెళ్లి కరపత్రాలతో ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంల పట్టణ మహిళా అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ, 28 వార్డ్ లక్ష్మి దేవి,చంద్రశేఖర్, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు జబివుల్లా, మాజీ కౌన్సిలర్ సీతారాం రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి,మెరువా కుమార్,41 వార్డ్ శూ లం శివ ప్రసాద్,ప్రొద్దుటూరు రూరల్ మండలం కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయభాస్కర్ రెడ్డి, రాజుపాలెం మండల కన్వీనర్ దనిరెడ్డి విశ్వనాథరెడ్డి, కడప పార్లమెంటు అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, వెలవలి పద్మనాభరెడ్డి, మాజీ వెంగలాయపల్ల సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి,ప్రొద్దుటూరు, మెరువా మూర్తి, 5 వార్డ్,బొమ్మిరెడ్డి ప్రసాద్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుంకర వేణుగోపాల్, 35వార్డ్ నాగ సుబ్బరాయుడు,ముదిరెడ్డి రామ్మోహన్ రెడ్డి,14 వార్డ్ మస్తాన్ గోలే,పర్లపాడు చంద్ర, పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి శ్రీనివాసులు, పొద్దుటూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిశెట్టి సురేంద్ర, ఉప్పరపల్లి లక్ష్మయ్య,ప్రొద్దుటూరు పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్ట బాలచరణ్ కుమార్,బండారు గురప్ప,8 వార్డ్ మధు, పెన్నా నగర్ మజీద్,చౌటపల్లి శివ నర్సింహులు,33 వార్డ్ ఉస్మాన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన సమస్యలు చంద్రబాబు దృష్టికి



**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం మండలంలోని గిరిజన సమస్యలపై టిడిపి గిరిజన యువనేత రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి మరియు ఏవీఎస్, ఏపీఎస్ జాతీయ అధ్యక్షులు బుక్కేమనోహర్ నాయక్ శుక్రవారం విజయవాడలో టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో కలిసి రాష్ట్రంలో గిరిజన యొక్క సమస్యలు, తంబళ్ళపల్లె నియోజకవర్గంలో గిరిజన సమస్యల గురించి వైసీపీ ప్రభుత్వం చేస్తున్నటువంటి 16 గిరిజనుల సంక్షేమ పథకాలను రద్దు చేసిన విషయం తెలిపి మరియు అరకు నియోజవర్గంలో గురుకుల రెసిడెన్సిలో చదువుకున్నటువంటి వసంత అనే బాలిక అనుమానస్పదంతో చనిపోయిందని ఆ విషయం అయన దృష్టికి తీసుకెళ్లారు.టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బంజారాల ఆరాధదైవం శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 తేదీన ప్రభుత్వం సెలవు దినముగా ప్రకటించాలని కోరారు.

# రాజకీయాల్లో వుండి పోరాడితే ఈ స్థితి వచ్చేది కాదు కదా

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** గత నాలుగున్నర సంవత్సరముల నుండి రాజకీయాల్లో వుండి ప్రజల పక్షాన పోరాడితే మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డికి ఈ స్థితి వచ్చేది కాదు కదా అని మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి 40 కోట్ల విలువైన చెన్నకేశవస్వామి దేవుని మాన్యం కాజేస్తున్నారని, ఫ్లెక్సీలు వేసి ధర్నా చేశారని, కానీ గతంలో ఆ భూమిని వరదరాజులరెడ్డి అల్లుడు రామచంద్రారెడ్డి కబ్జా చేయాలని చూడటం గుర్తు లేదా అని ప్రశ్నించారు. ఈ విషయమై వరదరాజులరెడ్డి రాధా స్వామి వద్ద ప్రమాణం చేస్తారా తెలిపాలన్నారు. టికెట్ కోసం దుర్భాషలాడటం సరికాదన్నారు. తాము దేవుని మాన్యం కోసం ఆశపడమని, ఆ స్థలంలో కేవలం ప్రజల ప్రయోజనం కోసం రోడ్డు ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు.



# ప్రజల కోసం అడుగు : అభివృద్ధి చంద్రబాబుతోనే అని భరోసా



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పుత్తా

## భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పుత్తా నరసింహారెడ్డి

**వల్లూరు మేజర్ న్యూస్ :** ప్రజల కోసమే అడుగు రాష్ట్ర ప్రజల అభివృద్ధి చంద్రబాబుతోనే అని భరోసా అని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పుత్తా నరసింహారెడ్డి అన్నారు, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా వల్లూరు మండల పరిధిలోని ఆదినిమాయపల్లి పంచాయతీలో ప్రతి ఇంటికి వెళ్లి అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని భరోసా ఇస్తున్న పుత్త నరసింహారెడ్డి, ఆదిమాయపల్లి మాజీ సర్పంచ్ గొర్ల నారాయణ ఆధ్వర్యంలో మిట్టపల్లి గ్రామంలో 35 కుటుంబాలను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పుత్తా, పంచాయతీలోని ఇంటింటికి వెళ్లి పుత్తా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివృద్ధి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని భరోసా కల్పించారు, ప్రజల కోసం, ప్రజల అభివృద్ధి కోసం కష్టపడే వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు, వైసిపి పాలనలో అభివృద్ధి ఎక్కడైనా జరిగిందా అని ప్రశ్నించారు, ప్రజలు మన రాష్ట్రంలో పనులు లేక వలస పోయే పరిస్థితి ఈనాడు ఏర్పడిందని తెలిపారు,అభివృద్ధి లేక రాష్ట్రం, ఉద్యోగాలు లేక యువత, నలిగిపోతున్న ప్రజలు బాగుండాలన్న, ఉద్యోగాలు రావాలన్నా, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల అభివృద్ధి జరుగు తుందన్నారు, టిడిపి ప్రవేశపెడుతున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఉపయోగపడతాయని తెలిపారు, చెప్పిన పథకాలు ప్రతి ఒక్కటి ప్రజలకు చంద్రబాబు అందిస్తారని భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ టీడీపీ యువ నాయకులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, పుత్త లక్ష్మిరెడ్డి, పుత్త సాయి నరసింహారెడ్డిలు, మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, ఎర్రమాచు రామ సుబ్బారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, శీతోర్ పల్లి కూలూరు ప్రతాపరెడ్డి, మండల టీడీపీ కార్యనిర్వాహ కార్యదర్శి ఎల్లప్ప గారి రామచంద్రారెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకులు మదన్ మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్‌బీసీకార్యదర్శిఇరగనబోయినహరికృష్ణ యాదవ్, రాఘవరెడ్డి, ఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి, కమలాపురం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పుల్లగూర శ్రీనివాసులు, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దూరి సురేష్, రాజేష్, సుమన్, గోటూరు టిడిపి నాయకులు వెంకటసుబ్బయ్య యాదవ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఓబులేష్ యాదవ్, కడప పార్లమెంట్‌ఎస్సీసెల్‌కార్యదర్శిదర్శవెంకట సుబ్బరాయుడు. ఏ ఒబయపల్లీ టిడిపి నాయకులు మామిళ్ళ చెన్నారెడ్డి, కమలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, కడప జిల్లా మైనార్టీ టిడిపి నాయకులు రెడ్డి కరీం, ఐటి డిపి నబి రసూల్, ఇసుకపల్లి టీడీపీ నాయకులు వెంకట సుబ్బారెడ్డి, వెంకటేశాపురం నరసింహ,రమణారెడ్డి, నాగ సుబ్బారెడ్డి, సద్దాం హుస్సేన్, రాఘవేంద్ర, ఆదినిమాయ పల్లె టీడీపీ నాయకులు నిమ్మకాయల వెంకట శివారెడ్డి, మల్లికార్జున రెడ్డి, శంకర్ రెడ్డి, రమణ రెడ్డి, ధూళి రవి, కిట్టయ్య, శివప్రసాద్ రెడ్డి, గ్రామప్రజలు,టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





పుత్తాకు హారతి పడుతున్న మహిళలు..

# జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి మనమంతా సిద్ధం

## పులివెందుల మున్సిపాలిటీ నుండి మేము సిద్ధం - సిద్ధం పోస్టర్లును ఆవిష్కరించిన వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేయడానికి పులివెందుల మున్సిపాలిటీ నుండి మేమంతా సిద్ధం అంటూ, అనంతపురం జిల్లా రాప్తాడు లో జరగబోవు సభకు సంబంధించిన సిద్ధం పోస్టర్లను పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి మరియు వైకాపా శ్రేణుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం లోని ప్రతి ఒక్క వైకాపా కార్యకర్త మరియు నాయకులు అభిమానులు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలివచ్చి సిద్ధం సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ, సిద్ధం సభకు వస్తున్నటువంటి ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ఆయా వార్డులలోకౌన్సిలర్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క వార్డుకు బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరూ సభలు విజయవంతం చేసే విధంగా కదలి రావాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి వార్డు నుంచి వచ్చేటువంటి ప్రజలను ఆయా వార్డు కౌన్సిలర్ బాధ్యత రహితంగా సభకు తీసుకువెళ్లి తిరిగి వారి వారి సురక్షిత గమ్యాలకు చేర్చే విధంగా బాధ్యతలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ, పురుషోత్తం దేనియల్,ఖాదర్‌భాషా, జేసిఎస్ ఇన్చార్జులు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్‌ప్రసాదు,వైకాపా నాయకులు , పద్మనాభరెడ్డి, రాజేష్ నాయుడు, శ్రీరాములు ,రమేష్, ప్రశాంత్, రాజా, నగిరిగుట్టనాగరాజు,సోపాలవీర,శ్రీరా ము లు,తదితరవైకాపానాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.





# పాల ఉత్పత్తులపై విద్యార్థులకు అవగాహన



పాల ఉత్పత్తులపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న శ్రీజ కంపెనీ పి ఐ బి నాగభూషణ్ యాదవ్

**కలికిరి మేజర్‌న్యూస్ :** శ్రీజ కంపెనీ తిరుపతి జైకా సంస్థ ఆధ్వర్యంలో పాలు, పాల ఉత్పత్తుల వల్ల కలిగే ప్రయోజనాలు గురించి పి ఐ బి నాగభూషణం యాదవ్ విద్యార్థులకు అవగాహన కలిగించారు. శుక్రవారం అక్షర పాఠశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించి పాలలో అనేక పోషక విలువలు ఉంటాయని, పాలల్లో కాల్షియం అధిక శాతం ఉడడం వల్ల ఎముకల బలోపేతంగా తయారవుతాయన్నారు. అంతే కాకుండా ఆలోచన శక్తి పెంపొంది పరీక్షల్లో తడబాటుకు గురికాకుండా ఉంటారని, ప్రతి ఒక్కరూ నిత్యంపాలుతాగిఆరోగ్యంగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచిం చారు. అనంతరంపిల్లలకుక్యారీబ్యాగ్‌లు,శ్రీజకంపెనీ పాల ఉత్పత్తులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజంపేట మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన అకేపాటి అమర్ నాథ్ రెడ్డి



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అకేపాటి అమర్ నాథ్ రెడ్డి శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి రాజంపేట మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో ఎన్నికల ప్రకారంనిర్వహించడం జరిగింది.మందుగా రాజంపేట పట్టణం రాంనగర్ సాయిబాబా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఎన్నికల ప్రచారం గడపగడప వైఎస్ఆర్ నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నీడగా తోడుగా ఉండాలని వాళ్లు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కృష్ణారావు యాదవ్ స్థానిక కౌన్సిలర్స్ తంభా సుబ్రహ్మణ్యం, విష్ణు నాయక్,శివ, చలపతి, ధర్మయ్య, ఈశ్వరయ్య,శ్రీను యాదవ్,శ్రీను,జిపు శ్రీను,విశ్వనాథ్ రెడ్డి,పోలి మురళి రెడ్డి,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి చేసి ఉంటే వైసిపికి ఓటెయ్యండి

## ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణ పరిధిలో ఒకటో వార్డు బొల్లవరంలో శుక్రవారం ఉదయం శాసనసభ్యులు రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మొదటి రోజు వార్డు లోని ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా తాను ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి, మీకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయం మా ప్రభుత్వం ప్రజలకు అందించిందని ఈ సందర్భంగా తెలిపారు. అభివృద్ధి చేసి ఉంటే ప్రజలుతప్పకుండావైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. పట్టణాన్నివందలకోట్లరూపాయలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, దీర్ఘకాలిక నీటిసమస్యనుపూర్తిగా పరిష్కరించామన్నారు. ఈ ప్రచారంలో వార్డ్ ఇంచార్జ్, రాష్ట్రఅదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి,వార్డుకౌన్సిలర్ పందిటి సరోజమ్మ,వెంకటేశ్వరస్వామిదేవస్థానంచైర్మన్‌గోనప్రభాకర్‌రెడ్డి, పట్టణాధ్య క్షులు కామిశెట్టిబాబు,కౌన్సిలర్లునాయకులు,డైరెక్టర్లువార్డుప్రజలు పాల్గొన్నారు.



# మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందాం

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** మళ్ళీ జగనన్ననే ముఖ్యమంత్రిగా చేసుకుందామని జమ్మలమడుగు ఎమ్మెల్యే మూలే సుధీర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని పి. బొమ్మేపల్లి పంచాయతీలోని బి.ఆర్ కొట్టాల గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన సీఎం నవరత్నాలతో ప్రజల హృదయాలను గెలుచుకున్నారని, వచ్చే ఎన్నికల్లో జగనన్నను మళ్ళీ సీఎం చేసుకుంటే మరింత సంక్షేమ పథకాలు అమలు చేస్తారన్నారు. అనంతరం గడప గడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామనాథ రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మి దేవి, వైసీపీ నేతలుప్రతాప్‌రెడ్డి,అమర్‌నాథ రెడ్డి, సత్య, శ్రీను, సుబ్బరాయుడు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకి గజమాలతో స్వాగతం పలుకుతున్న బి.ఆర్ కొట్టాల వైసీపీ నేతలు

## భూమి పూజ చేసిన పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు ఆర్టీసీ నల్లగుట్ట గ్యారేజ్ కి ఆనుకొని ఉన్న ప్రభుత్వ జాగాలో పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు , శివశక్తి డైరీ డైరెక్టర్ పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి బోర్ వేయుటకు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పెద్దనాన్న పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి అన్న ఎంపీ మిథున్ రెడ్డి ఆశయాలకు అను గుణంగా పీలేరు మండలంలో ఎన్నికల ప్రచారం నిమిత్తం పాల్గొంటానని, గత 30 సంవత్సరాలుగా పీలేరు మా కుటుంబానికి అనుబంధం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ జినత్ షఫీ, ఎంపీపీ సతీష్ రెడ్డి, వైయస్సార్ పార్టీ యువ నాయకులు జావిద్, వార్డ్ మెంబర్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ అక్రమ మద్యం పట్టివేత



పట్టుబడిన అక్రమ మద్యంతో సిఐ చాంద్‌బాషా, ఎస్సై ప్రవీణ్‌కుమార్

**వేంపల్లె మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ముతుకూరు గ్రామంలో భారీ అక్రమ మద్యం పట్టుబడినట్లు వేంపల్లె సీఐ చాంద్ బాషా వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు ఎస్సై ప్రవీణ్ కుమార్, సిబ్బందితో కలిసి అక్రమ మద్యంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆ గ్రామానికి చెందిన మాచనూరు వెంకటరమణ(60) వద్ద సుమారు 102 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం అతనిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ విధించినట్లు వివరించారు. మండలంలో ఎవరైనా ఎలాంటి అసాంఘిక, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎంతటి వారినైన ఉపేక్షించేదే లేదని సిఐ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వీరన్న, మహమ్మద్ అలి, మహేష్ పాల్గొన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించిన మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధాకర్..



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ పరిధిలోని సీనప్ప బావి వద్ద ఉన్న మెయిన్ బోర్ చెడిపోవడంతో పట్టణ ప్రజలకు నీటి సరఫరా నిలిచిపోయింది.. విషయం తెలుసుకున్న పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ వెంటనే స్పందించి ఆయన దగ్గరుండి పర్యవేక్షిస్తూ యంత్రం సహాయంతో సమస్యను గుర్తించి వెంటనే పరిష్కారం చేసి ప్రజలకు నీటి సమస్య లేకుండా పరిష్కరించారు.. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ పరిధిలో ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకురావాలని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు..

## అక్రమ మద్యం స్వాధీనం



**అట్లూరు, మేజర్ న్యూస్:** అట్లూరు మండలంలోని వేమలూరు గ్రామానికి చెందిన సుబ్బ నరసయ్య అనే వ్యక్తి వద్ద 45 అక్రమ మద్యం బాటిళు కలిగి ఉన్నాడని పోలీస్ స్టేషన్ కు సమాచారం రావడంతో అతని దగ్గర ఉన్న అక్రమ మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి, రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించడంజరిగిందనిఅట్లూరుఎస్సై కేసిరాజు తెలిపారు

## జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమంలో 390 మందికి వైద్య పరీక్షలు

– ప్రభుత్వ వైద్యాధికారిణి పి.హేమలత



ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న డాక్టర్లు

**దువ్వూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష 2 నిర్వహిస్తున్నందున అందులో భాగంగా మండల పరిధిలోని ఇడమడక గ్రామ సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది ప్రభుత్వ వైద్యాధికారిని డాక్టర్ హేమలత తెలిపారు. శుక్రవారం ఇడమడక గ్రామ సచివాలయం నందు నిర్వహించిన ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమంలో 390 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ హేమలత పేర్కొన్నారు. అలాగే కంటి వైద్య నిపుణులు చంద్రమౌళి 26 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో ఐదు మందికి కంటి అద్దములు అవసరమని గుర్తించడమైనదని చంద్రమౌళి తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి డాక్టర్ ఎం నాగయ్య, డాక్టర్ కె. శ్రీలత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికిమందులుపంపిణీచేశామని డాక్టర్ హేమలత తెలిపారు. అనంతరం వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని డాక్టర్ హేమలత తెలిపారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణాధికారి రాజగోపాల్, సిహెచ్ఓ విజయకుమారి,సూపర్వైజర్ సువర్ణ , సచివాలయ సిహెచ్ఓ శ్యామల, ఏఎన్ఎం విజయభారతి, ఇతర సచివాలయ సిహెచ్వోలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూర్య , చంద్రప్రభ వాహనంపై శ్రీ సౌమ్యనాథ స్వామి

ఆలయంలో పోటెత్తిన భక్తులు



ఉదయం సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చిన సౌమ్యనాథుడు

**నందలూరు మేజర్‌న్యూస్:** ఉమ్మడి కడప జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీసౌమ్యనాథ స్వామి ఆలయంలో శుక్రవారం రథసప్తమి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులు స్వామివారిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.శ్రీ సౌమ్యనాథస్వామివారుఉదయం కుర్మాలంకారంలో సూర్య ప్రభ వాహనంపై మాడ వీధుల్లోతిరుగుతూభక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి శ్రీకృష్ణ భగవానుని అలంకారంలో చంద్రప్రభవాహనంపైశ్రీ సౌమ్యనాథ స్వామి వారినిమాడ వీధులలో ఊరేగించారు.

## జగనన్న ప్రభుత్వంలో వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత

–ప్రభుత్వ సలహాదారులు నాగార్జున్ రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం పిఆర్ అండ్ ఆర్ డి సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది .ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పని చేస్తున్న డాక్టర్లతోనూ, సిబ్బందితో ఇష్టాగోష్టిగా మాట్లాడి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల కంటే ప్రస్తుతం ఈ ప్రభుత్వ ఆసుపత్రికి పేషెంట్లు 350 నుండి 400 వరకు ప్రతిరోజు వస్తున్నారని, అదేవిధంగా ఆస్పత్రిలో గైనకాలజిస్ట్ డాక్టర్ అందుబాటులో ఉన్నారని మహిళలను సంబంధించి డెలివరీ కేసులు చూడడం జరుగుతుందన్నారు. ఆస్పత్రిలోరికార్డులు పరిశీలించి ప్రజలకు మంచిగా వైద్యాన్ని అందించాలని ఆయన కోరారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకురావడం పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లను సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులకు కొరత లేదన్నారు. కావున ప్రజలు ఫిజియోథెరపీ. డెంటల్. ఆర్థోపెటిక్. జనరల్ సర్జన్. మహిళ డాక్టర్లు గైనకాలజిస్ట్ అందరూ ఉన్నారని కావున ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.జగనన్న చేస్తున్న అభివృద్ధి సంక్షేమ వల్ల ఏపీలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జగనన్న మళ్లీ వస్తేనే ఈ సంక్షేమ పథకాలన్నీ అమలు అవుతాయని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వెంకట నాగేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## సుగమంచిపల్లె గ్రామస్తులను టిడిపిలోకి ఆహ్వానించిన భూపేష్ రెడ్డి



టిడిపి కార్యాలయంలో టిడిపిలోకి చేరిన సుగమంచిపల్లె గ్రామస్తులు

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నియోజవర్గంలోని కొండాపురం మండలం కే సుగమంచిపల్లె గ్రామా నికి చెందిన పది కుటుంబాలను తెలుగుదేశం పార్టీలోకి కండువా కప్పి టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి ఆహ్వానించారు శుక్రవారంజమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొండాపురం మండలం కె .సుగుమంచిపల్లె గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి . పార్టీలో చేరిన వారు రఘునాథ్ రెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి, పవన్, బాబు రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మాధవరెడ్డి, తదితరులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి చంద్రబాబునాయుడునిముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో తెలుగు దేశం పార్టీ అధికారం లోకి చేపడుతూ వస్తుందని అన్నారు వైసిపి చేసిన మోసాలను ప్రజలు గమనిస్తున్నారని నియోజవర్గంలో ప్రతి గ్రామంలో టిడిపికి భారీగా ఘన స్వాగతం లభిస్తుందని అన్నారుఈ కార్యక్రమంలో కొండాపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, కోడూరు ఎంపీటీసీ రామముని రెడ్డి, వీర శేఖర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, చిన్న నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు

జిల్లా అధికార ప్రతినిధి కంచి రెడ్డి సీనియర్ లీడర్ వెంకట్రామిరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుడుతోందని ఈ రోజు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రింట్ మీడియా సమావేశంలో పేర్కొనగా, ఒక్క సినిమాను చూసి ముఖ్యమంత్రి బయపడడం ఇదే తొలిసారని, అలాగేరైతుల బతుకు చిత్రం పై తీసిన సినిమాను అడ్డుకునే నీచ స్థితికి జగన్ ప్రభుత్వం దిగజారిందని సీనియర్ లీడర్ మద్దూరు పేర్కొన్నారు.సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే జగన్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటి చెప్పాలని ప్రజలు అన్ని గమనిస్తునే ఉన్నారని,ఈ సినిమా ద్వారా ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందనే భయంతో వైసీపీ కోర్టుకు వెళ్లిందని జిల్లా అధికార ప్రతినిధి కంచిరెడ్డి అన్నారు. 34 వేల మంది రైతుల త్యాగాలకు వాస్తరూపంగా నిలిచింది రాజధాని ఫైల్స్ వేల మంది రైతుల త్యాగాలను బూడిదలో పోసిన పన్నీరును చేశాడు ఈ సైకో సీఎం అమరావతి రైతుల ఉసురు పోసుకున్నాడు జగన్ రెడ్డి అని మీడియా సమావేశంలో ప్రజలకు తెలియజేశారు..రాష్ట్రం కోసం, ప్రజల కోసం తీసిన సినిమాను ఆ రాష్ట్ర సిఎం అడ్డుకోవడం దారుణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండలం సీనియర్ లీడర్ సోమసేకర్ రెడ్డి తదితరులుపాల్గొనడం జరిగింది.

సూర్య
www.suryaa.com



# ప్రాంగణ ఎంపికలలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల విజయభేరి




**అన్నమయ్య మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రాంగణ ఎంపికల యందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపిక య్యారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల కరస్పాండెంట్ కే.పీ.వి. సుబ్బయ్య మాట్లాడుతూ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బహుళజాతి సంస్థ అయిన కోయాప్స్ సంస్థ నిర్వహించిన ఎంపికలలోఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుండి 23 మంది విద్యార్థులు , ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం నుండి 6 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలియజేశారు. గత 23 సంవత్సరాల నుండి కళాశాలలో విద్యను అభ్యసించిన ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు, సాఫ్ట్వేర్ మరియు వివిధ శాస్త్ర, సాంకేతిక, పరిశోధన సంస్థల యందుదేశవిదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని వివరించారు . ప్రస్తుత అకాడమిక్ అవసరాలకు తగిన సౌకర్యాలను మరియు మౌలిక వసతులను పెంచుకొని, నాక్ గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేశామని ఒక ప్రకటనలో తెలియజేశారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గురువారం నాడు సంస్థ ప్రతినిధులు రెండు దశలలో టెక్నికల్ వ్రాత పరీక్ష మరియు మౌలిక ఇంటర్వ్యూ నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులను సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజనీర్లుగా ఎంపిక చేసుకున్నారని వివరించారు. ఎంపికైన విద్యార్థులకు 4.2 లక్షల వార్షిక వేతనం ఇతర అలవెన్సులు ఉంటాయని తెలియజేశారు. కళాశాలలో అర్థమెటిక్, రీజనింగ్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై అందిస్తున్న ప్రత్యేక శిక్షణ తోనే నాలుగవ సంవత్సరం చదువుతున్న సమయంలోనే ఎంపిక కావడం గర్వకారణమని అభిప్రాయపడ్డారు. .కళాశాలలో ప్రతి విద్యార్థిని విద్యార్థికి ఉద్యోగ అవకాశం కల్పించడమే ధ్యేయంగా కళాశాల యందు మౌలిక వసతులుకల్పించిఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు .ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి .బాలాజీ ,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి సుభహాన్ , ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కార్తికేయన్, ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్ , వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు అభినందించారు.

# వైసీపీ ఐదేళ్ల పాలన,అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలి

### టిడిపి- జనసేన కలయికతో రాష్ట్రంలో అరాచక పాలన అంతం - మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు షాజహాన్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** టిడిపి జనసేన కలయి కతో రాష్ట్రంలో అరాచక పాలనను సాగనం పుదామని మాజీ ఎమ్మెల్యే,టిడిపి నాయకులు షాజహాన్ బాషా పిలుపు నిచ్చారు.శుక్రవారం స్థానిక బెంగళూరు బస్టాండ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు వైసీపీ చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో విలువలతో కూడిన పరిపాలన తెలుగుదేశం జనసేన ఉమ్మడి పార్టీల కలసిన ప్రభుత్వం ఏర్పాటు ద్వారా సాధ్యమన్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 10 నుండి 11 అసెంబ్లీ స్థానాల్లో తెలుగు దేశం పార్టీ గెలవబోతోందని,అలాగే రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఐదు శాసనసభ స్థానాల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని విశ్వా సాన్ని వ్యక్తం చేశారు.తాను ఎమ్మెల్యేగా మదనపల్లి నియోజక వర్గంలో చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధమని ప్రకటిం చారు.రాజంపేట ఎంపీకి ఎంతో ప్రాధాన్యత ఉన్న ఇక్కడచేసిన అభివృద్ధి శూన్యమని విమర్శిం చారు. నియోజక వర్గంలోజరుగుతున్న కార్యక్ర మాల్లోప్రోటో కాల్‌నిబంధనలుఉల్లంఘన కొనసాగు తోందని దీనికి సమాధానం చెప్పాలని నిల దీశారు.

**అనిబిసెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు యూజీసీ అనుమతి ఉందా..?** మదనపల్లి బీటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను బిసెంట్ యూనివర్సిటీ స్థాయి కల్పిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంపైన యూజీసీ అనుమతి ఉందా అని ప్రశ్నించారు.తాను ఎమ్మెల్యేగా బీటీ కళాశాల అభివృద్ధి కోసం కృషి చేశానని వివరించారు.ఇందులో భాగంగా ఆరు కోట్ల రూపాయలు నిధులను ముఖ్యమంత్రి ద్వారా కళాశాల అభివృద్ధికి అందించడం జరిగిందని, ఇందులో ఆస్తుల పరిరక్షణకు ప్రహరీ గోడ నిర్మాణం రవీంద్రనాథ ఠాగూర్ కాటేజ్ అభివృద్ధి మరియు ఆడిటోరియం ఇతర భవనాలు నిర్మాణం కోసం కళాశాలకు అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి,కేంద్రమంత్రులువెంకయ్యనాయుడు, చిరంజీవి సాయి ప్రతాప్ లు నేరుగా కళాశాలకు వచ్చి నిధులను ప్రకటించడం జరిగిం దన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాదెళ్ల విద్యా సాగర్, నాగూర్ వల్లి,బాలు స్వామి,నవీన్ చౌదరి,నాదెళ్ల శివ,జీవి నాయుడు,గురునాథ్ యాదవ్, షంషీర్, బాలమాలి శేఖర్,రఘుపతినాయుడు,పూలకుంట్లహరి, నాగమణి,రెడ్డిబ్బా,హసీనా,శ్యామలమ్మ, గిరీష్, శ్రీరామ్, సంఘం హరి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# మూడిండ్ల పల్లెలో ఘనంగా సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత ప్రధమ వార్షికోత్సవం



సీతారాముల స్వామికి పూజలు నిర్వహించిన గ్రామస్తులు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోనిమూడిండ్ల పల్లె గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత ప్రధమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మూడిండ్ల పల్లె గ్రామంలో ఉదయం నుంచి పెద్ద ఎత్తున మహిళలు సీతారాముల స్వాములకు అభిషేకం నిర్వహించారు. వేద పండితులచే పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి చిన్న సింగన పల్లె గ్రామానికి చెందిన శ్రీ శ్రీ రామ మహిళా కోలాట బృందం వారు కోలాటం నిర్వహించారు. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

# రబీలో సాగు చేసిన పంటలకు ఈ-క్రాప్ తప్పనిసరిగా చేయించాలి

### - వ్యవసాయ ఉపసంచాలకులు చంద్ర నాయక్



రైతు భరోసా సిబ్బంది సమస్యలపై మాట్లాడుతున్న జెడి చంద్ర నాయక్

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** రబీ సీజన్లో రైతులు ఏ పంట సాగుచేసిన ఆ పంటలకు ఈ-క్రాప్ తప్పనిసరిగాచేయించాలనిఅన్నమయ్య జిల్లా వ్యవసాయ ఉపసంచాలకులు చంద్రనాయక్ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో రామాపురం లక్కిరెడ్డిపల్లి, గాలివీడు, వీరబల్లి మండలాలకు చెందిన రైతు భరోసా సిబ్బందికిసమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని దీనివలన పీఎం కిసాన్ పథకం కింద ప్రతి రైతుకు 2000 రూపాయలు తమ ఖాతాలో జమ అవుతుందని ఆయన తెలిపారు. ప్రతి రైతు నుండి ఈనెల 21వ తేదీ లోపు ఈ-క్రాఫ్ బుకింగ్, ఈ కేవైసీ తప్పకుండా చేయించాల న్నారు.రైతుల నుంచి ఈ కేవైసీ విష యంలో క్షేత్ర స్థాయి సిబ్బంది అల సత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రబీ,ఖరీఫ్ సీజన్లో పంట సాగు చేసిన రైతుల వివరాలు తప్పనిసరిగా రైతు భరోసా కేంద్రాల్లో పొందుపరచాలన్నారు.రైతు భరోసా కేంద్రాల్లో పని చేసే సిబ్బంది అర్హత కలిగిన రైతులను గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను, ఎరువులనుసకాలంలోఅందించాలని ఆయన సూచించారు.లక్కిరెడ్డిపల్లిసహాయసంచాలకులు జయ రాణి,ఏవోరమేష్‌బాబురావు,ఏ.ఈ.ఓలు కరోలిన్, అనూష,ఏ.ఈచాన్‌భాషనాలుగుమండలాల రైతు భరోసాకేంద్రాలక్షేత్రస్థాయిసిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే మెరుగైన వైద్యం

### - 2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల వద్దకే మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపిపి ఎన్.లక్ష్మిగాయిత్రీ, ఎంపిడిఓ దివిజ సంపతిలు పేర్కొన్నారు. 2 వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని స్థానిక 1వ సచివాలయంలో వారు ప్రారంభించారు. అనంతరం వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందజేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక, స్వల్పకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికోసం ప్రత్యేక వైద్య క్యాంపు ద్వారా ఆధునిక వైద్య సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే అవసరమైన వారికి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి ప్రభుత్వ ఖర్చులతో వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా తమ అనారోగ్య సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల వద్ద వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి, స్పెషలిస్ట్ వైద్యులు, ఇఓ సుబ్బారెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయులు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** శ్రీ భారతి హై స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న పొట్టేటి హారికకు ఇన్స్పైర్ మనాక్ 2023- 2024 విద్యా సంవత్సరంలో పంపించిన ఆటోమేటిక్ ఆల్కలిక్ బ్రీత్ అనలైజర్ అను ప్రాజెక్టుకు 10 వేలు రూపాయల అవార్డు లభించింది. మద్యం సేవించిన వారు శ్వాస సంబంధిత పరికరం ద్వారా కనుగొని, వారు కారు గాని బస్సు గాని, లారీ గాని నడపడానికి ప్రయత్నం చేస్తే ఆ పరికరం వాసన ద్వారా వాసనను పసిగట్టి, ఆ పరికరం లో ఉన్న మైక్రో కంట్రోలర్ కి చేరవేస్తుంది, అప్పుడు ఆ మైక్రో కంట్రోలర్ ఇంజన్ యొక్క డిసి మోటర్ ని ఆపివేస్తుంది తద్వారా మద్యం సేవించిన వారు వాహనాలు నడిపే అవకాశం తగ్గుతుంది, దాని వలన రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చును. ఈ విద్యార్థిని పంపిన ప్రాజెక్ట్ కు రూ.10 వేలు లభించడంతో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ముక్కర వెంకట సుబ్బారెడ్డి ఆ విద్యార్థినికి, విద్యార్థినిని గైడ్ చేసినటువంటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్కర నిర్మలాదేవికి అభినందనలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హారిక కు శుభాకాంక్షలు తెలిపారు.

# బాలాజీ నగర్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్** స్థానిక మున్సిపల్ పరిధిలో 15 వ వార్డ్ బాలాజీ నగర్ శుక్రవారం సాయంత్రం టిడిపి ఇంచార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోబాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ఇంటింటికిప్రవీణ్‌రెడ్డిఅక్కహరితప్రజలకుకరపత్రాలతో వివరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో15 వార్డ్ మురళి, ప్రసాద్ రామజి,రాజేష్,నాని, కీర్తి,నూర్జహాన్, మాజీ కౌన్సిలర్‌భాగ్యమ్మ,మాజీ కౌన్సిలర్ సూర్యనారాయణ రెడ్డి,టి.గుర్రప్ప, రాష్ట్ర బిసిసెల్‌కార్యదర్శితాటిశ్రీనివాస్ యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవులదస్తగిరయ్య,ద్వారకా నగర్ కిట్టు, గంగా సుధాకర్ యాదవ్, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్,వరికుంట్ల శ్రీధర్, హొటల్ మధు,8 వార్డ్ మధు,టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.



## వైసీపీ నుంచి టిడిపిలోకి 100 కుటుంబాలు చేరిక



**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని శ్రీనివాస కళ్యాణం మండపం నందు శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో సింగసాని గురురాజా, సింగసాని విజయ భాస్కర్ అలియాస్ బుజ్జి, ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని సుమారు 100 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో లోకి ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువ నాయకులు రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు నితీష్ రెడ్డి మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అధికారంలోకి వచ్చిన వెంటనే అందరికీ న్యాయం చేస్తామని తెలిపారు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో మాత్రమే పేద బడుగు బలహీన వర్గాలకు సరైన న్యాయం చేకూరుతుందని తెలిపారు పార్టీలో చేరిన గురురాజా విజయభాస్కర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అన్యానికి గురి అయినారనితెలిపారు వైసిపి పార్టీ ఆధ్వర్యంలో మాకుమా కుటుంబానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని సరైన ప్రాధాన్యత ఇవ్వకుండా అవమానించడం వల్లనే ఆ పార్టీ విడాల్సిన పరిస్థితిఏర్పడిందితెలిపారు ఈ కార్యక్ర మంలో బద్వేల్పట్టణఅధ్యక్షులు వెంగల్ రెడ్డి కలస్పాడు మాజీజడ్పిటిసిరాంభూపాల్రెడ్డి తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ భాష వెంకటయ్య యాదవ్ వడ్లపూడి నాగ భూషణం తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, టౌన్, అర్బన్

**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్

**మైదుకూరు నియోజకవర్గంలో**
ఖాజీపేట, బీ మఠం

**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి

**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ, కలకడ, పీలేరు రూరల్, వాయల్పాడు

**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి,
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైం,
రామసముద్రం

**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం,తంబళ్లపల్లె, పెద్దమండెం,
కురుబలకోట

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో
అన్ని కేంద్రాల్లో
పని చేయడానికి ఆసక్తి కలిగిన
అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్

ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## రైతుల త్యాగాలకు వాస్తవ రూపం రాజధాని ఫైల్స్ సినిమా

### రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ నిలబెట్టిన ఘనత జగన్ రెడ్డిదే - టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అమరావతి రాజధాని ఫైల్స్ సినిమాతో వైసీపీ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టిందని ఒక్క సినిమాను చూసి ముఖ్యమంత్రి భయపడడం ఇదే తొలిసారి అని, రైతుల బతుకు చిత్రంపై తీసిన సినిమాను అడ్డుకునే నీచ స్థితికి జగన్ ప్రభుత్వం దిగజారిందని తన క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు విమర్శించారు.సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే జగన్మోహన్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈసినిమా ద్వారా ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందని భయంతోనే వైసిపి కోర్టుకు వెళ్లిందని ఎద్దేవా చేశారు. రాజధాని అమరావతిలో 33 వేల మంది రైతుల త్యాగాలను బూడిదలు పోసి నాశనం చేసిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రం కోసం ప్రజల కోసం తీసిన సినిమాను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని ఛిద్రం చేసిన తుగ్లక్ సీఎం మూడు రాజుల మూడు రాజధానుల పేరుతో మోసం చేసి ప్రాంతాల పేరుతో ప్రజలను రాజకీయ లబ్ధి పొందాలని జగన్మోహన్ రెడ్డి కుట్ర చేస్తున్నాడని ఈసందర్భంగా జగన్ మోహన్ రాజు తెలియజేశారు.ఆనాటి ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు తెలిపిన నేడు రాష్ట్ర సీఎం అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో మాట మార్చాలని అయన విమర్శిం చారు.మాట తప్పను మడమ తిప్పను అనే మన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్రుల రాజధాని అమరావతిపై ఎందుకు యూ టర్న్ తీసుకున్నాడు సమాధానం చెప్పాలన్నారు. నారా చంద్రబాబు నాయుడు మహాయజ్ఞంలా ప్రారంభించిన అమరావతిని కావాలనే తెలుగుదేశం పార్టీకి వస్తున్న మైలేజ్ ను చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఈ సైకో చేష్టలు చేస్తున్నాడని విమర్శించారు.నిన్నటిదాకా మూడు రాజధానుల పాట పాడిన వైసిపి నేడు హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అని అంటుందని,పక్క రాష్ట్రాల దగ్గర రాజధాని కావాలని ఆడుకునే స్థాయికి దిగజార్చిన ఈ సైకో సీఎం మూడో రాజధానుల పేరుతో ఏపీని నిలువ దోపిడి చేసి ఈఐదేళ్లలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు.అంతేకాకుండా రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ నిలబెట్టిన ఘనత జగన్ రెడ్డికే దక్కింది అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు,సీనియర్ నాయకులు కోటయ్య నాయుడు,ఎంపీటీసీ సురేష్,తెలుగు యువత నియోజకవర్గ నాయకులు తోట శివశంకర్,నాగేంద్ర తులసి, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో విడత ఆసరా కార్యక్రమంలో ఎంపి, ఎమ్మెల్యే

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్ర మంలో పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి , ప్రభుత్వ విప్,శాసనసభ్యులుకొరముట్లశ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిథున్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలులో భాగంగా చెప్పిన మాటకే కట్టుబడి, రాష్ట్ర మంత్రా నాలుగో విడత ఆసరాను అందించడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, వైస్ ఎంపిపి ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, ఆర్డీవో మోహన్ రావు,వైఎస్ఆర్సీపీస్టేట్ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ,ఏపీటూరిజండైరెక్టర్మండల నాగేంద్ర, ఉప సర్పంచ్ తోట శివ సాయి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,డైరెక్టర్ ముజీబ్ ,గుణిశెట్టి ప్రశాంతి, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, బి ఎల్ నరసింహారెడ్డి,ఎల్వి మోహన్ రెడ్డి, తమ్మిద తిరుపాల్, పట్టణ కన్వీనర్ రమేష్, కో ఆప్షన్ సభ్యులు అన్వర్ భాష,డ్వాక్రాఏరియాకోఆర్డినేటర్నిరంజన్, సర్పంచులు,ఎంపీటీసీలు,భారీ సంఖ్యలో స్వయం సహాయక మహిళలు,వైసీపీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎంపిపి మెయిన్ పాఠశాల నందు యస్ ఆర్ లాజిస్టిక్ అధినేత కల్లూరు గంగాధర్ రెడ్డి పాఠశాలకు ఉపయోగపడే 24000 రూపాయల విలువ చేసే పోర్టబుల్ అంప్లిఫైర్ ను శుక్రవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు గంగాధర్ రెడ్డి ఆయన సతీమణి మల్లేశ్వరిలను శాలువా, పూలమాలతో చిరు సత్కారం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శివ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




సూర్య

## పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

# రక్తదాన కరపత్రాల ఆవిష్కరణ



**మైదుకూరు మేజర్ న్యూస్ :** దేవుని కడపలో రథసప్తమి సందర్భముగా శుక్రవారం రక్తదానం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రక్తదానం చెయ్యండి.. ప్రాణదాతలు కండి అంటూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఏపీ ఎస్ ఆర్టీసీ రీజనల్ మాజీ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి చేతుల మీదుగా కరపత్రాల ఆవిష్కరణ జరిగినది. దాదాపు 2వేల కరపత్రాలను రక్తదాన ప్రచార సేవకుడు రాయల్ కరిముల్లా పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని రెడ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతనంగా 50 పడకల ఆసుపత్రి, సచివాలయం,బస్ షెల్టర్‌లను ప్రారంభించిన ఎంపీ మిథున్ రెడ్డి, కొరముట్ల



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలో చిట్వేల్ రోడ్డు నందు నూతనంగా నిర్మించిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ప్రజలకు హాస్పిటల్ ను ప్రారంభించి మంచికి మారుపేరుగా ప్రభుత్వానికి , ఎంపీకు, ఎమ్మెల్యే కు స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే నూతన సచివాలయంను,చిట్వేల్ రోడ్డు నందు బస్ షెల్టర్ లను పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్ రెడ్డి ,ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ తోట శివ సాయి, టూరిజం డైరెక్టర్ నాగేంద్ర,మండల కన్వీనర్ సుధాకర్ రాజు,చెవ్వు శ్రీనివాసరెడ్డి, వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాల హేమన వర్మ,జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, గునిశెట్టి రమేష్ ,వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాగేంద్ర , పట్టణ కన్వీనర్ రమేష్, వైసీపీ నాయకులు ఎంపీటీసీలు, సర్పంచ్ లు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్** :శుక్రవారం ఉస్మాన్ నగర్ సచివాలయాల ఉద్యోగులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమం జేపీసీ చైర్మన్ ఎస్ వెంకట రమణఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్బంగా మాట్లాడుతూ మాట్లా డుతూ ఉద్యోగఉపాధ్యాయకార్మికకాంట్రాక్టుఔట్సోర్సింగ్ఉద్యో గులందరి న్యాయమైన డిమాండ్లను ఈ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. అందులో భాగంగా సిపిఎస్ విధానం రద్దు చేస్తూ తిరిగి ఓపిఎస్ విధానం అమలు చేయాలని డీఏ బకాయిలు పిఆర్సి అయ్యార్ తదితర రావలసిన బెనిఫిట్స్ అన్ని వెంటనే ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీవో ఉపాధ్యక్షులు పి శేష పాణి ఎన్. హరి ప్రసాద్ సంఘ నాయకులు బి హరిప్రసాద్ బాబు కళ్యాణ్ సుధాకర్ వార్డు సచివాలయాల ఉద్యోగులందరూ పాల్గొన్నారు.




# మైలవరం గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసిన వైసీపీ నాయకులు



నాయకులతో కలిసి మాట్లాడుతున్న దృశ్యం

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండలంలో వైసీపీ నాయకులు సుడిగాలి పర్యటన చేశారు శుక్రవారం మైలవరం మండలంలో గల నవాబ్ పేట ,దుగ్గన పల్లె, గొల్లపల్లి,వద్దిరాల, దొడియం, నక్కవానిపల్లె, బొగ్గులపల్లె,బుగుసానిపల్లి గ్రామాలలో వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డిఆధ్వర్యంలో 500 కుటుంబాలు పై చిలుకు పెద్దఎత్తున వైఎస్సార్సీపీ పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి నియోజకవర్గంలో మంచి వైఎస్ఆర్ పార్టీకి ఆదరణ లభిస్తుందని అన్నారు అలాగే పేదల కోసం ముఖ్యమంత్రి జగనన్నఅనేకసంక్షేమపథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అందించడం గొప్ప విషయం అన్నారు వైఎస్ఆర్ ప్రభుత్వం రైతులకు చేనేతలకు కార్మికులకు ప్రతి ఒక్కరికి చేయూతను అందిస్తుం దనితెలిపారుహార్టీ కల్చర్‌చైర్మన్‌సంబటూరు ప్రసా ద్‌రెడ్డి మహేశ్వర్ రెడ్డి ఆంజనేయులు యాదవ్ పెద్ద ఎత్తునవైఎ స్సార్సీపీనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.



వైఎస్ఆర్సిపిలో చేరిన గ్రామాల ప్రజలు

# ఘనంగా చీర్ల లిఖిత్ రాయల్ పుట్టినరోజు వేడుకలు

– కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నియోజవర్గంలోని ప్రజలకు సుపరిచితుడు,కులమతాలకు అతీతంగా నిత్యం ప్రజలకు సేవ చేస్తూ ప్రజల్లో ఉండే వ్యక్తి కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి సుపరిచితుడు.ఆయన ముద్దుల మనవడు చీర్ల లిఖిత్ రాయల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా స్థానిక మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి నందు రోగులకు మరియు రోగుల అటెండర్లకు బ్రెడ్డు పండ్లు మరియు భోజనం అందించడం జరిగింది. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ నందు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లిఖిత్ రాయల్ కి పట్టణం లోని ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా సర్పంచ్ పసుపులేటి చలపతి,మాజీ సర్పంచ్ పసుపులేటి పార్వతమ్మల వివాహ వార్షికోత్సవం కావడం విశేషం.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బలహీన వర్గాల పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ,పేద ప్రజలకు సాయం చేసే వ్యక్తి కురువంక సర్పంచ్ చలపతి అని కితాబు నిచ్చారు.వారి కుటుంబంలో పుట్టిన రోజు,ఇతర శుభకార్యాలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం పలువురికి స్ఫూర్తినిస్తుందన్నారు. పసుపులేటి లిఖిత్ రాయల్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలనిఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురవంక సర్పంచ్ చలపతి, వారికుమారుడు శశి కుమార్,బోర్ వెల్స్ సుధాకర్, కాపునాడు అధ్యక్షుడు ఆంజనేయ కుమార్,కువైట్ మాధవరెడ్డి,బీవైఎస్ నాయకులు పునీత్,హరీష్, మోహన,చిరు, కుమార్, నవీన్,జగ్గా,శశి,దేవేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని పేరు వింటే జగన్‌కు భయం



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జగన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతి రాజధాని అని అసెంబ్లీ సాక్షి ఒప్పుకొని అదేవిధంగా తర్వాత చంద్రబాబు నాయుడుకు ఎక్కడ పేరు వస్తుందో అని నాన్న కుతంత్రాలు పడి అమరావతిని రాజధాని తొలగించి మూడు రాజ్యాలను ప్రకటిం చడం చాలా బాధాకరమైన విషయం అన్నారు శుక్రవారంజమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బ రామిరెడ్డి మాట్లా డుతూ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి అమరావతి రాజ ధాని అని అసెంబ్లీ సాక్షిగా ఒప్పుకొని, అధికా రంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబుకి ఎక్కడ పేరు వస్తుందో అని దుర్బుద్ధితో అమ రావతిని రాజ ధానిగా తొలగించి మూడు రాజధానులను ప్రకటించా దన్నారు. ఆ ప్రకటన ప్రకటనగానే మిగిలిపోయింది తప్ప ఆచరణకు నోచుకోలేద`న్నారు. అమరావతి కోసం భూమి ఇచ్చిన రైతుల త్యాగాలను కళ్ళకు కట్టినట్లు చూపించిన రాజధాని ఫైల్స్ అనే సినిమాను ప్రజలు చూడకుండా, వాస్తవాలు ప్రజలకు తెలియకుండా చేయాలని దుర్మార్గపు ఆలోచనతోనే ఆ సినిమాను ఆడకుండా తన అధికార బలం ఉపయోగించి సినిమా ప్రదర్శన నిలిపి వేయించాడు.ఇది పిరికి పంద చర్య అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, నాగరాజు,లక్ష్మయ్య, నాగార్జున, మునిస్వామి, రాజారెడ్డి,గంగాధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకటకృష్ణ, వెంకటేశ్వర్ రెడ్డి, సుబ్బయ్య, రాజేష్, బాబు,తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ విధానాలను తిప్పి కొట్టాలి




నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ సిపిఎం కాంగ్రెస్ పార్టీలు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగిస్తుందని పరిశ్రమలు గనులు విద్యుత్ అడవి సంపదలను బ్యాంకింగ్ ఎల్ఐసి తదితర సంస్థలన్నీ ఆదాని అంబానీలకు కట్టబెట్టి నాశనం చేస్తుందని సిపిఐ కార్యదర్శి ప్రసాదు. సిపిఎం కార్యదర్శి దాసు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాముల బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు దేశవ్యాప్త గ్రామీణ బందులో భాగంగా స్థానిక స్టేట్ బ్యాంక్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం బ్యాంక్ మేనేజర్ నాయక్కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాలను ప్రశ్నించిన వారిని వేధింపులు గురి చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తూ రాజ్యాంగ ఉల్లంఘనకు రాష్ట్రాల హక్కులను హరించి వేస్తుందని. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని వారు అన్నారు. స్వామి నాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం అన్ని పంటలకు 50% మద్దతు తీసుకువచ్చి చట్టం తేవాలని. రైతుల రుణాలు మాఫీ చేయాలని కనీస వేతనం 26,000 అమలు చేయాలని ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్ లో రెండు లక్షల కేటాయించి రెండు వందల రోజులు పని దినాలు పెంచాలని వారన్నారు అదేవిధంగా పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్ర పంటల బీమా పథకం ఇవ్వాలని కృష్ణా జలాల పంపిణీలో రాష్ట్ర హక్కులు కాపాడాలని ఇన్పుట్ సబ్సిడీ పంటల బీమా వెంటనే ఇవ్వాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. చుక్కల భూములకు బంజర భూములకు వెంటనే పట్టాలి ఇవ్వాలి రైతులకు కేరళ తరహాలో ఋణం ఉపశమన చట్టం తేవాలి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి అని వారన్నారుసిఐటియుపట్టణకార్యదర్శి దాసరి విజయ్ ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు ఏ ఐ వై ఎఫ్ఓబులేసు డివైఎఫ్ఐ వినయ్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్‌నాయకులు నరసమ్మ శివమ్మ ఇందిరా సిద్దమ్మ రామలక్ష్మి ప్రసన్న సీఐటీయూ నరేంద్ర కృష్ణారెడ్డి సీఐటీయూ ఆటో కార్మికులు పాల్గొన్నారు

# కార్మిక కర్షక వ్యతిరేక చట్టాలను రద్దు చెయ్యాలి

## సిపియం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు – కార్మిక సమ్మె, గ్రామీణ బంద్ విజయవంతం




**మదనపల్లె మేజర్ న్యూస్ :** నిరంకుశత్వంగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు తలపెట్టిన రైతాంగ, పారిశ్రామిక కార్మిక బంద్ సందర్భంగా నిరసనలు వెల్లువెత్తాయి. ముందుగా పట్టణంలోని బ్యాంకులు, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం, హెడ్ పోస్ట్ ఆఫీసు మూత వేయించి బంద్ చేపించారు. ఈ సందర్భంగా పట్టణంలో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం ముందు బెంగళూరు రోడ్డుపై రాస్తారోకో చేపట్టారు. ఐసీడీఎస్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరిన అంగన్వాడీలు చిత్తూరు బస్టాండ్ సర్కిల్ నందు మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి పర్మినెంటు చెయ్యాలని, ఉపాధి హామీ పని దినాలు పెంచాలని, కూలీ 600 రూపాయలు ఇవ్వాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన, మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని, విద్యుత్ బిల్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశ సరిహద్దులో రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నప్పటికీ, నరేంద్ర మోడీ ప్రభుత్వానికిచీమకుట్టినట్టైనాలేదని ఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతు సంఘాలు, రైతులు, కార్మికులు, కార్మిక సంఘాలు గ్రామీణ పారిశ్రామిక బందుకు పిలుపునిచ్చాయని తెలిపారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతన చట్ట ప్రకారం 26 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, కనీస మద్దతు ధర చట్టం చేయాలని , కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న, రైతులు, కార్మికుల పై దేశ సరిహద్దులో రణరంగం మాదిరిగా నరేంద్ర మోడీ ప్రభుత్వం రబ్బర్ బుల్లెట్ గుల్ల వర్షం కురిపిస్తూ, బాష్ప వాయువు ప్రయోగిస్తూ, రైతులను, కార్మికులను నిర్బంధిస్తుందని ఆయన అన్నారు. ఇప్పటికే 60 మంది రైతులు గాయాల పాలయ్యారని అన్నారు. అంతేకాకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా, రవాణా రంగ కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేస్తుందని తెలిపారు. ట్రాన్స్పోర్ట్ చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఒకవైపున స్వామినాథన్ కు అవార్డు ఇస్తూనే, మరోవైపున స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయడానికి పూనుకోని, దుర్మార్గపు పరిపాలనను కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా, కార్మికులకు కనీస వేతన చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వకుండా , కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తూ ప్రభుత్వం అచ్చేదీన్ అని భీరాలు పలుకుతుందని అన్నారు. దుర్మార్గపు బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు కార్మికులు, కర్షకులు ఐక్యంగా కలిసి రావాలని కోరారు. ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయకుండా, వ్యవసాయ కార్మికులు ఉపాధి కార్మికుల పొట్ట కొట్టేందుకే నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ పనులను నిలిపివేస్తూ, ఉపాధి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని మండిపడ్డారు. ఉపాధి కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పిస్తూ, రోజువారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల నాయకులు పవన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుధాకర్, సిఐటియు నాయకులు ప్రభాకర్ రెడ్డి, నారాయణ, ఖదీర్ అహ్మద్, రాజశేఖర్, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి పి.రాజేశ్వరి, నాయకులు మధురవాణి, గంగాదేవి, విజయ, పంచాయతీ వర్కర్ల సంఘం నాయకులు గోపాల్, ఐటియుసి నాయకులు కృష్ణమూర్తి తదితరులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# కడపాయపల్లె హరిజనవాడలో సమస్యలు పరిష్కరించండి

## ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక మండల అధ్యక్షులు బత్తల శివకుమార్ డిమాండ్



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** కడపాయపల్లె హరిజనవాడలో సమస్యలను అధికారులు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక మండల అధ్యక్షులు బత్తల శివకుమార్ డిమాండ్ చేశారు. మండలకేంద్రమైన సిద్దవటంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కడపాయపల్లె హరిజనవాడ కాలనీల పరిస్థితి చాలా ధారుణంగా ఉందన్నారు. గ్రామ సమస్యల పరిస్థితుల గురించి పలుమార్లు అధికారులకు విన్నవించడం జరిగిందన్నారు. కడపాయపల్లె హరిజనవాడలో తాగు నీటిసమస్య నెలకొందని, రోడ్ల పరిస్థితి కూడా ధారుణంగా ఉందన్నారు. చెత్తకుండిలలో వేయవలసిన చెత్త గ్రామాల వీధుల్లో పేరుకుపోయిందన్నారు. గ్రామ సర్పంచు శివారెడ్డి కి పలుమార్లు విన్నవించినా పట్టించుకోలేదని ఆరోపించారు. ఎండాకాలం రాకముందే పెన్నా నదిలో నీళ్లు రావడం లేదని గ్రామస్తులకు ఏదో ఒకసాకు చెబుతున్నారన్నారు. కడప నగరానికి సమీప లింగంపల్లి పెన్నానది నుంచి పైపులైన్ ద్వారా నీటి సౌకర్యం జరుగుతుంటే పెన్నానదికి 50 మీటర్ల దూరం కూడా లేని కడపాయపల్లె హరిజనవాడకు నీళ్లు ఇంకిపోయాయని చెప్పడం దారుణమన్నారు. రోడ్డు సమస్యపై రోడ్లు వేసిన తమకు బిల్లులు రావని బిల్లులు మీరు తెప్పిస్తారా? మేము రోడ్లు వేయిస్తామని చెబుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జగనన్న కాలనీలో నీటి వసతి లేదని, రోడ్లు వేయలేదన్నారు. అలాగే లింగంపల్లి, కడపాయపల్లె ప్రధాన రహదారులు రోడ్డుకు గాడీ లు కొట్టి మురుగునీరు వదులుతున్నారని వాటి వల్ల ప్రజలు విషజ్వరాలు సోకి ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికైనా మండల అధికారులు స్పందించి తమకు నీటి వసతి కల్పించి, తమ గ్రామంలోని వీధుల్లో పేరుకుపోయిన చెత్త నిల్వలను తొలగించి, రోడ్ల సమస్యలను పరిష్కరించి, మురికి కాలువలు మంజూరు చేయాలని ఆయన కోరారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి ద్వారా ఎంపిడిఓ ఉమా మహేశ్వరరావుకు వినతి పత్రాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక సభ్యులు పాలెం నారాయణ, లక్ష్మణ్ కుమార్, పాలెం లక్ష్మీ నరసింహ, శివ ప్రసాద్, శివకుమార్, గంపాల చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మా చిన్నారుల పుట్టినరోజును వెలుగు సంస్థలో జరుపుకోవడం ఆనందమయం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లిలో మండల న్యాయ విజ్ఞాన వేదిక నందు న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న బాలజ్యోతి రాజశేఖర్ గార్ల కవల పిల్లలైన రుషిరుద్ర తేజ రూహికల 5వ పుట్టినరోజు వేడుకలను అమ్మ చెరువు మిట్టనందుగల వెలుగు ప్రత్యేక పాఠశాల,వృద్ధాశ్రమం నందు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా న్యాయవాది బాలజ్యోతి మాట్లాడుతూ మా పిల్లల పుట్టిన రోజు వేడుకలు వెలుగు సంస్థలో ఉన్న పిల్లలు వృద్ధుల మధ్య జరుపుకోవడం మాకెంతో సంతోషంగా ఉందనీ,మా పిల్లలకు దివ్యాంగలను పరిచయం చేయాలనీ వారి యొక్క మానసిక,శారీరక స్థితుల గూర్చి తెలియజేయడం కోసం వెలుగు సంస్థలో పిల్లల జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు.ఇక్కడ ఉన్న అవ్వలను చూస్తుంటే మా అమ్మమ్మను చూస్తున్నట్లు ఉందని తెలిపారు.ఎంతోమంది చిన్నారులు,వృద్ధుల ఆలనా పాలనా చూస్తున్న వెలుగు ఉదయ మోహన్ రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమనిఆమెకొనియాడారు.మదనపల్లిలోని వివేకానంద ఆశయం ఫౌండేషన్ ఫౌండర్ గుంపు భాను ప్రకాష్ ఈ పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా రుషిరుద్ర తేజరూహిక కేక్ కట్ చేయగా వెలుగు సిబ్బంది,పిల్లలు,వృద్ధులు పుట్టినరోజుశుభాకాంక్షలుతెలియ జేశారు. చివరగా పిల్లలకు ,వృద్ధులకు చాక్లెట్లు,బిస్కెట్స్ పంచిపెట్టారు.ఈ కార్యక్ర మంలో అడ్వకేట్‌బాలజ్యోతి రాజశేఖర్,గుంపు భాను ప్రకాష్,వెలుగు సెక్రటరీ యం. ఉదయమోహన్‌రెడ్డి,కన్వీనర్‌ఆర్. భాగ్యలక్ష్మి,ప్రిన్సిపాల్‌పి. లీనా కుమారి,సోషల్ వర్కర్ యం.గీత, సిబ్బంది,చిన్నారులు ,వృద్ధమహిళలు పాల్గొన్నారు.

# రైతులను దగా చేస్తున్న మోడీ ప్రభుత్వం

## – గద్దె దిగేంతవరకు ప్రతి ఒక్కరు సైనికుల వలె పనిచేయాలి – మోడీ దిష్టిబొమ్మతో శవయాత్ర చేపట్టిన అఖిల పక్షం




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** సీపీఐ, సిపిఎం, ఏఐటీయూసీ, సీఐటీయూసి,కార్మిక,రైతు,వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా కడపజిల్లా పోరుమామిళ్ళ అంబేద్కర్ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు భారత ప్రధాని మోడీశవయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా మోడీ డౌన్ డౌన్ నినాదం చేస్తూ, దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈసందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్.భైరవ ప్రసాద్,సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాదవిధానాలు రైతుల పాలిట ఉరితాడులుగా మారాయన్నారు. ఐదేళ్ల పాలంలో 3 లక్షలమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డార ని, మోడీ తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్స్ మూలంగా పరిశ్రమల్లో సంపద సృష్టించే కార్మికులను ఏ హక్కులు లేని బానిసలుగా మార్చాయ న్నారు.కేంద్ర, రాష్ట్ర సంస్థలలో 23లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నను యువత ఉద్యోగాలు లేక భారత్ నిరుద్యోగ భారత్ గా వెలిగిపోతుందని విమర్శించారు.మోడీ తీసుకొచ్చిన జీఎస్టీ వల్ల ప్రతిరోజు ధరలు పెరుగుతున్నాయని, నిత్యవసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేక అందనంత దూరంలో ఉన్నాయన్నారు. మోడీ ప్రభుత్వా న్ని గద్దె దింపే వరకు ప్రతి ఒక్కరు సైనికుల వలె పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. కులాల, మతాల, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం, ముస్లిం మైనారిటీ లకు అనే రకాలుగా ఇబ్బందులు పెట్టడం, ఈ విధంగా అనేక రకాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న నరేంద్ర మోడీని గద్దె దింపే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు సపా, పిరయ్య, వెంకటేశ్వర్లు, రవీంద్ర,ఆటో నాయకులు , ప్రభాకర్, చంద్ర,, జ్యోతి, సిఐటియు మండల కార్యదర్శి చిన్నయ్య, సుందరం, రవి, ఆటో యూనియన్ అధ్యక్షులు ప్రసాదు, ఐద్వా సంఘం మండల నాయకురాల్లు బీబి ,లూర్దు మేరీ, గురయ్య,మహిళలుకార్మికులురైతులు పాల్గొన్నారు.

# మండల కాపు సంక్షేమ సేన అధ్యక్షుడిగా అరిగెల శివప్రసాద్



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి శ్రీహరి రాగి దోమయ ఆదేశాలతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుడ్డ శరత్ బాబు, ప్రెసిడెంట్ రెడ్డి నాని అధ్యక్షతన శుక్రవారం మండల కాపు సంక్షేమ సేన అధ్యక్షుడిగా అరిగెల శివప్రసాద్ నియమించారు . ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర పెద్దల ఆదేశాల మేరకు కాపు సేన సంఘం బలోపేతానికి కృషి చేస్తామని ఈ బాధ్యతలు అప్పగించిన జిల్లా మరియు రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బలిజల ఐక్యత కోసం పోరాటాలు చేసి బలిజ కుల సంఘానికి న్యాయం చేయుటకు తమ వంతు కృషి చేస్తామన్నారు

# గర్భసర్జరీ ఆపరేషన్ కొరకు మహిళకు రక్తదానం

### శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ జాన్ సెక్రటరీ,బాలశివ కళాశాల వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవికళ్యాణ్

### రక్తదానం చేద్దాం ప్రాణదాతలుగా మారుదాం - అన్నదానం ఆకలి తీరుస్తుంది రక్తదానం ప్రాణాన్ని నిలుపుతుంది



**మైదుకూరు మేజర్ న్యూస్ :** గర్భ సర్జరీ ఆపరేషన్ కొరకు రక్తదానం అందించిన బాలశివ కళాశాల వైస్ ప్రిన్సిపల్ తెలుగు అధ్యాపకుడు శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ జాన్ సెక్రటరీ భూమిరెడ్డి రవి కళ్యాణ్ రక్తదానం చేయడం జరిగింది. ప్రొద్దుటూరు లో నివాసముండే కామనూరు వాసులు పెద్ది భారతి 40 సంవత్సరాల వయసు గర్భ సర్జరీ ఆపరేషన్ కొరకు రక్తం తక్కువగా ఉండడంతో శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఏపీ శివ ను సందర్శించగా అత్యవసరముగా ఏ బి పాజిటివ్ బ్లడ్ కావాలని అనడంతో రక్తం ఎక్కించాలని కడప రిమ్ డాక్టర్ సూచనమేరకు పేషెంట్ ఏబి పాజిటివ్ రక్తం కోసం పేషెంట్ బంధువులు తరపున ఫోన్ చేయగామైదు కూరు శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ జాన్ సెక్రెటరీ మైదుకూరు బాలశివ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకుడు, వైస్ ప్రిన్సిపాల్‌గా సూర్య దినపత్రిక రిపోర్టర్‌గా పని చేస్తున్న భూమి రెడ్డి రవి కళ్యాణ్‌కడప రిమ్స్ కు పోయి రక్తదానం చేశారు. దాత రక్తంను పేషెంట్ బంధువులకు అందచేశారు. రక్తదాతకు కడప రిమ్స్ హాస్పిటల్ నందు వాలంటరీకిడొనేషన్ సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రక్తదాత భూమిరెడ్డి రవికళ్యాణ్ మాట్లాడుతూ ఇప్పటికి20 సార్లు రక్తం ఇవ్వడం జరిగింది. ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం అలవాటు చేసుకోవాలని రక్తదానం చేయడం ద్వారా మనిషి జీవితాలను కాపాడిన అనుభూతి ఆస్వాదించ వచ్చునని ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని ప్రతి వ్యక్తి రక్తదానం చేస్తూనే ఉండాలని అప్పుడే మంచి ఆరోగ్యంగా ఉంటాడని గొప్ప అనుభూతి కోసం రక్తదానం చేయండి చేయించండి అనిరక్తాను బంధం జీవన బంధంరక్తం ఉత్పత్తి చేసే వస్తువు కాదు మానవ శరీరంలో సహజంగా తయారవుతుంది అందుకే రక్తాన్ని రక్తదానం వల్ల మాత్రమే వేరొకరికి అన్ని ఇవ్వగలం రక్తదానం చేయడం కొద్ది నిమిషాల పని ఇది మరొకరికి జీవితాన్ని ప్రసాదిస్తుంది రక్తదానం చేయండి రక్తసంబంధం పెంచుకోండి.రక్తదానం చేయడం అంటే మరొకరికి జీవితాన్ని ఇవ్వడమే మనము రక్తదానం చేద్దాం ప్రాణదాతలుగా మారుదాం ప్రాణాన్ని పోసేందుకు వైద్యుడు అవ్వాలా రక్తదాతగా నువ్వు మారితే సరిపోలా వారెవ్వా రక్తదానం నిలబెడుతుంది నిండి ప్రాణం అన్నదానం ఆకలి తీరుస్తుంది రక్తదానం ప్రాణాన్ని నిలుపుతుంది రక్త దానం చేయండి ప్రాణదాతలు కండి నువ్వు ఇచ్చే రక్తం వేరొకరికి జీవితం ఒకరికి దానం మరొకరికి ప్రాణం రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి సదా భరతమాత సేవలోని భూమి రెడ్డి రవి కళ్యాణ్ తెలపడం జరిగింది.

# ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి

### ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయొద్దు - రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి - ఏఐటియూసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా




**వేంపల్లె మేజర్‌న్యూస్:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని ఏఐటియూసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రామంజనేయులు, సిపిఐ కార్యదర్శి వెంకట రాములు, సహాయ కార్యదర్శి బ్రహ్మం లతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ధరలు విపరీతంగా పెరిగాయని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయవద్దని, కేంద్ర సంపదను కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందని, ఆ విధానాన్ని స్వస్తి చెప్పాలని కోరారు. అలాగే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.భవననిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పథకాలను కొనసాగించాల న్నారు. అంతే కాకుండా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించేం దుకు ఐక్యపోరుకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘంమండలాధ్యక్షుడు చల్లా బాలాజీ, కోశాధికారి దస్తగిరి, నాగేశ్వరరావు, బాబ్ జాన్, రత్నమయ్య, మల్లేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.



# విష ఆహారం తిని పది మేకలు మృతి

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు పురపాలక పరిధిలోని శెట్టివారి పల్లి గ్రామానికి చెందిన శెట్టి వారి పల్లె గ్రామానికి చెందిన రైతు మద్దూరు దస్తగిరి పోషించుకుంటున్న పది మేకలు విష ఆహారం తిని మృత్యువాత పడ్డాయి.మేకలకు ఆహారం కోసం ముక్కొండ ప్రాంతానికి వెళ్లగా అక్కడ విషంతో కూడిన ఆహారం తినడంతో అక్కడికక్కడే 10 మేకలు మృతి చెందడంతో రైతు దస్తగిరి కన్నీటి పర్యంతమవుతున్నారు. విష ఆహారం కారణంగా మృత్యువాత పడిన మేకలకు పరిహారం అందించి అధికారులు ఆదుకోవాలని బాధిత రైతు దస్తగిరి విన్నవించుకోవడం జరిగింది.

# కడప కీర్తిని చాటిన లిల్లీ సినిమా

### అభినందనందిన వైయస్.ఆర్ జిల్లా రచయితల సంఘం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** లిల్లీ సినిమాకు 2023 సంవత్సరానికి గానూ ఉత్తమ బాలల చలనచిత్రంగా ఎంపీక కావడం పట్ల వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం హర్షం వ్యక్తం చేసింది.పాన్ ఇండియా ద్వారా 7 జూలై 2023 విడుదలైన చిత్రం లిల్లీకడప నగరానికి చెందిన బాబు రెడ్డి జి సతీష్ కుమార్ నిర్మాతలుగా శివం దర్శకత్వంలో వెలువడింది. నిర్మాత బాబు రెడ్డి కుమార్తె బేబీ నేహా , సుబ్బారెడ్డి ప్రధాన పాత్రగా వెలువడిన లిల్లీ సినిమా బృందాన్ని వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం బృందం కలిసి శుభాకాంక్షలు తెలియజేసింది.ఈ సందర్భంగా వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర పరిశ్రమలో కడప జిల్లాది విడదీయరాని అనుబంధం అని లిల్లీ సినిమా మరో ఆణిముత్యంగా నిలిచిందన్నారు.బేబీ నేహా, బేబీ ప్రణీత రెడ్డి ప్రధాన పాత్రలుగా విడుదలైన ఈ చిత్రం వర్తమాన తెలుగు చలనచిత్ర రంగంలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిందని అధికార భాష సంఘంసభ్యులుడా.తవ్వా వెంకటయ్య కొనియా డారు.అతి చిన్న వయసులోనే సినీ రంగప్రవేశం చేసిన నేహా భవిష్యత్తులో కడప కీర్తిని ఇనుమడింప చేయగలదని కవి వెల్లాల వెంకటేశ్వరాచారి ఆకాం క్షించారు.అతి చిన్న వయసులోనే విశేషమైన నటనను కనబరిచిన నేహా ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచిందని యోగి వేమన విశ్వవిద్యాలయం అకడమిక్ కన్సల్టెంట్స్ డా. రెడ్డి శేఖర్ రెడ్డి , డా.వెంకట రమణ చెప్పారు. ఈ సందర్భంగా వైయస్ ఆర్ జిల్లా రచయితల సంఘం వారు బాబు రెడ్డి,నేహా, వెంకట సుబ్బారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు.నిర్మాత బాబు రెడ్డి, అందులో నటించిన వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ లిల్లీ సినిమా ద్వారా కడప జిల్లా గొప్పతనం దక్షిణ భారతదేశమంతా వ్యాపించిందని ఇప్పటికే కన్నడ , మలయాళం, హిందీ మరాఠీలలో బహుభాషా చిత్రంగా ప్రేక్షకులను అలరిస్తున్నదనిఈ చిత్రం ప్రధానంగా బాలలకు ఎంతో స్ఫూర్తి దాయకంగా ఉందని తమ కృషిని గుర్తించి సత్కరించిన వై.యస్.ఆర్ జిల్లా రచయితల సంఘం వారికి ధన్యవాదాలు తెలిపారు.

# జగనన్న ఇళ్ల నిర్మాణంలో నాణ్యత లేదని, రాజకీయం ఉనికి కోసం తప్పుడు ప్రచారం

### భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి



**ప్రొద్దుటూరు, అర్బన్ మేజర్‌న్యూస్ :** నూతనంగా జగనన్న కాలనీ నిర్మా ణం లో నాణ్యత లేదని,రాజ కీయం ఉనికి కోసం తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రవీణ్ అని 32 వార్డు కౌన్సిలర్ భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సి పల్ చైర్మన్ ఛాంబర్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బొల్లవరంలోని జగనన్న లే అవుట్ లో గురువారం టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి జగనన్న ఇళ్లు నాణ్యత లోపించాయని, 2 సెంట్లు అని చెప్పి ఇవ్వలేదని ఆరోపించారని, కానీ అక్కడ దాదాపు 1300 ఇళ్లు నిర్మిస్తున్నది టిడిపి నాయకులు మునిశేఖర్ రెడ్డి అని, ఆయనను తాము సంప్రదించగా కేవలం ప్రవీణ్ రాజకీయాలకోసమేఈవిధంగావ్యవహరించారని తెలిపారని వివరించారు. ఆ సందర్శనకు వెళ్లిన వారంతా కేవలం టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరిఅభిమానులేఅని,లబ్ధిదారులుచాలాతక్కువ సంఖ్యలో వున్నారని ఆరోపించారు. ఇటీవలే ప్రవీణ్ కు టిడిపి టికెట్ లేదని తెలిసిందని, కావున ఇకనైనా ఇలాంటి చర్యలు మానుకోవాలని సూచించారు.

# ఎన్నికల ప్రచారంలో పోరెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపల్ పరిధిలో ఒకటో వార్డు బొల్లవరం లో స్థానిక శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సమక్షంలో, ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉదయం పో రెడ్డి సుజాత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి వార్డు ప్రజల మధ్యలో జన్మదిన వేడుకలు చేసుకోవడం విశేషం, వార్డు ప్రజలు, వైసిపి నాయకులు,మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, మహిళలు పోరెడ్డిని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, ఆ భగవంతుని ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు, కల్పించాలని, సామాజిక సేవలో మరిన్ని ప్రజలకు చేయాలని తన శ్రేయోభిలాషులు, మిత్రులు, తదితరులు ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్, పో రెడ్డి కుమారులు సందీప్,పో రెడ్డి ప్రదీప్, కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, కాకర్ల నాగ శేషారెడ్డి, గోన ప్రభాకర్ రెడ్డి, శౌరి సుభాష్ రెడ్డి సుభాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, మహిళలు, వార్డు ప్రజలు, తదితరులు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిత్యపూజ గ్రంధాలు భక్తులకు పంపిణీ



**వేంపల్లె మేజర్ న్యూస్:** సకల దేవతల నిత్యపూజలకు సంబంధించిన గ్రంధాలను భక్తులకు పంపిణీ చేసినట్లు అవోపా మహిళ విభాగం అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ తెలిపారు. శుక్రవారం స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అవోపా మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆరవేటి నిర్మల సహకారంతో ప్రచురించిన పూజ గ్రంధాలు భక్తులకు పంపిణీ చేశామని, భక్తులు కూడా వీటిని సరైన విధానాలతో సద్వినియోగం చేసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్షుడు బిజిఎస్ సునిల్, మహిళాఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# రాజధాని ఫైల్స్ సినిమా విడుదల పై జగన్‌కు భయమెందుకు

### టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్



**చెన్నూరు మేజర్ న్యూస్:** అమరావతి రాజదానికి రైతులు దాదాపు 33 వేల ఎకరాలు రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది ప్రజల కోసం త్యాగం చేస్తే వారికి ప్రభుత్వ ఒప్పంద ప్రకారం హక్కులను కాపాడాల్సింది పోయి ముఖ్యమంత్రి రైతులు పడుతున్న కష్టాలు,బతుకుల పై సినిమాను విడుదల చేస్తే జగన్మోహన్ రెడ్డికి భయమెందుకని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చర్యలకు అలిసిపోయిన రాజదాని రైతులు తిరిగి ప్రజా స్వామ్యపద్ధతిలో పోరాటం చేస్తుంటే అట్టి వారిపైన దాడులు,భౌతిక దాడులు చేయ డమే కాక అక్రమ కేసులు బానాయించి మహిళలు అని చూడకుండా వారిని మానసికంగా క్షోభకు ప్రభుత్వం గురి చేశారన్నారు.అన్నిటిని లెక్క చేయకుండా రైతులు విరోచితంగా 1500 రోజులు పైన వివిధ కార్యక్రమమాలతో పోరాటాన్ని సాగిస్తూ అన్యాయాన్ని గురించి స్వచ్ఛందంగా,సామాజిక భాద్యతతో రాజధాని ఫైల్స్ సినిమా తీస్తే ప్రభుత్వం అడ్డుకోవడం ఏమిటని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు.ఈ సినిమా ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందనే భయ్యంతో కోర్టుకు పోయారన్నారు.అయిన కూడా కోర్ట్ పూర్వఫలాలు పరిశీలించి తీర్పు ఇచ్చిందని తెలిపారు. జగన్ నాడు అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు పలికి అధికారం రాగానే ప్రాంతాలవారీగా విడగొట్టి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నాం న్నారు.రైతుల బతుకులచిత్రం పై సినిమా తీస్తే అడ్డుకో వటం ప్రభుత్వం దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. రాజధాని ఫైల్స్ సినిమాతో ప్రభుత్వం ఎందుకు భయబడుతుంతో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పైన అసత్యాలతో కూడిన సినిమా దర్శకుడు రాంగోపాల్ వర్మతో చిత్రికరిస్తే వారి కుటుంబం ఎంత మనోవేదనకు గురైయారో అర్థం చేసుకోవచ్చున్నారు. రాజధాని సినిమాలో రైతుల వాస్తవికతను చిత్రికరిస్తే వైసీపీ తట్టుకోలేకుందన్నారు.

## డీ.అగ్రహారం గ్రామంలో ఇంటింటికి త్రాగునీటి ప్రారంభోత్సవం కార్యక్రమంలో పుట్టా సుధాకర్ యాదవ్

### డీ.అగ్రహారం గ్రామంలో ఇంటింటికి త్రాగునీటి అందజేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గంలోనిబ్రహ్మంగారిమఠం మండలం రేకలకుంట గ్రామపంచాయతీ డి అగ్రహారం గ్రామం నందు.గతంలో ఈ గ్రామంలో ఇంటింటికి కొళాయిలు లేక మహిళలు సుమారు ఒక కిలోమీటర్ దూరంలో ఉన్నటువంటి పొలాల్లో ఉన్న బోర్ల దగ్గరికి వెళ్లి నీళ్లు తీసుకొని వచ్చేవాళ్లు అలాంటి మహిళల కష్టాలు తొలగించడం కోసం ఈ గ్రామ తెలుగుదేశం నాయకులు ముందుకు రావడం జరిగినది అందులో భాగంగా డీ.అగ్రహారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కానాల మల్లికార్జున రెడ్డి,రామచంద్ర మాధవరెడ్డి, వెంకటేష్ రెడ్డి, వెంకట రమణారెడ్డి ల సొంత నిధులతో పది లక్షల వ్యయంతో త్రాగునీటి కోసమై బోరు, మోటారు, ఇంటింటికి పైప్ లైన్ కనెక్షన్ ఇప్పించి ఈ పథకాన్ని తిరుమల తిరుపతి దేవ స్థానం మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ మైదు కూరు నియోజకవర్గం ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా ఈరోజు ప్రారంభోత్సవ కార్యక్రమం చేయడం జరిగింది.గ్రామ ప్రజలతో మాట్లాడుతూ సుధాకర్ యాదవ్ రాబోయే కాలంలో మీ గ్రామానికి శాశ్వతంగా త్రాగునీటి సమస్య మరియు సాగునీటి సమస్య లేకుండా చేస్తానని అంతే కాకుండా ఈ పని రేకులకుంట పంచాయతీ మరియు డి అగ్రహారం గ్రామంలోని భూ సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ గ్రామంలో త్రాగునీటి సమస్య తీర్చడంతో గ్రామంలోని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటామని ప్రజలు చెప్పడం జరిగింది.2024 సాధారణ ఎన్నికలలో మీ యొక్క ఓటు వేసి వేయించి అఖండమైన మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడమైనది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నపల్లె సుబ్బారెడ్డి, బ్రహ్మంగారిమఠం క్లస్టర్ ఇంచార్జ్ వివేకానంద రెడ్డి, మాలేపాటి సుబ్బారావు కానాల మల్లికార్జున రెడ్డి,రామచంద్ర మాధవరెడ్డి, వెంకటేష్ రెడ్డి, వెంకట రమణారెడ్డి ,వెంకటేష్, నాగేంద్ర, ఓబయ్య, అమరావతి వెంకటసుబ్బయ్య, కొండ ఓబయ్య, పెరుగు నాగేష్, సాంబయ్య, ఓబులేసు, రంగయ్య, భీమయ్య, నాగయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని ప్రజలకు చేరువ చేయాల్సిన భాద్యత నాయకులదే

### మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ స్పష్టం
### రాయలసీమ జిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశానికి హాజరు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రజల ఆలోచన విధానంలోని మార్పు గమనించి కాంగ్రెస్ పార్టీని మరి ంత చేరువ చేయాల్సిన బాధ్యత అందరిపై వుందని కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గ నాయ కులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొ న్నారు.శుక్రవారం అనంతపురంలో జరిగిన రాయలసీమ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అన్నిస్థాయి అధ్యక్షులతో జరిగిన సమావేశంలో ఎస్.రెడ్డి సాహెబ్ పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఇంచార్జ్,ఏఐసీసీ సెక్రటరీ మాణిక్యం ఠాగూర్ విచ్చేసి పార్టీ నాయకులకు దిశా,నిర్దేశం చేశారు.వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఏవిధంగా ముందుకు వెళ్ళాలి,లక్ష్యాన్ని ఏవిధంగా చేసుకోవాలనే అంశలపై సమావేశంలో చర్చించడం జరిగింది.మరికొద్ది రోజుల్లో జరుగబోవు శాసనసభ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ పార్టీ బలోపేతం చేయడానికి పలు సూచ నలు,సలహాలు అందించారు.ఈ సమావేశానికి మదనపల్లె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి,నిమ్మనపల్లి మండల అధ్యక్షులు పి.ముబా రక్ ఖాన్,రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా, తంబళ్లపల్లె నియోజకవర్గం నాయకులు చల్లా నాని తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిపక్ష పార్టీల హక్కులను కాలరాస్తున్న జగన్ సర్కార్

### - రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ విమర్శలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైసిపి ప్రభుత్వం నిరంకుశ వైఖరి అవలంబిస్తూ ప్రతిపక్షాలకు ఉన్న హక్కులను కూడా కాలరాస్తోందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్ మండిపడ్డారు.శు క్రవారం నిమ్మనపల్లి సర్కిల్ నందు గల తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆర్.జే.వెంకటేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ భీమవరం పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసుకున్న తరువాత హెలికాప్టర్ దిగడానికి అనుమతి ఇవ్వకుండా చేయడం, మాజీ ముఖ్యమంత్రి,టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బాపట్ల పర్యటనకు వస్తే అక్కడ కూడా హెలికాప్టర్ దిగడానికి నిరాకరించడాన్ని తీవ్రంగా ఖండించారు.రాజధాని ఫైల్స్ సినిమాకు తీవ్ర ఆటంకాలు కలిగించడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.సెన్సార్ సర్టిఫికేట్ తీసుకుని విడుదలైన రాజధాని సినిమాను పోలీసులను అడ్డుపెట్టుకుని అడ్డుకోవాలని చూడటం తగదన్నారు.తనకు అనుకూలమైన యాత్ర సినిమా కోసం ఎడాపెడా అనుమతులు ఇవ్వడం,అందులోని పాత్రలు ఇతరులను కించపరిచే విధంగా ఉన్నా ఆదేవిధంగా ఒత్తిడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లను విమర్శిస్తూ సినిమాలు తీసిన యాత్రా,వ్యూహం సినిమా లకు ఎలాంటి ఇబ్బందులు, అభ్యంతరాలు వుండవని ఎద్దేవా చేశారు.మరోవైపు మదనపల్లె నియోజక వర్గంలో ఎమ్మెల్యే నవాజ్ బాషా వుండగానే ఇన్‌చార్జ్ చేత సిఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ,అధికారిక కార్యక్రమాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు.ఎమ్మెల్యే పదవీ కాలం వుండగానే ఆయనను దూరం పెట్టిన సంస్కృతి వైసిపి వారికే చెల్లిందని విమర్శలు గుప్పించారు.ఈ సమావేశంలో టిడిపి నాయకులు రాజన్న,రామచంద్ర నాయుడు,రెడ్డెప్ప పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పుట్టా సుధాకర్ యాదవ్

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలంఆంజనేయ కొట్టాల గ్రామములో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసినటువంటి మినీ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ గ్యారంటీలను కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి పథకాల గురించి వివరించన మోదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగుదేశం పార్టీ అధికారం లో రాగానే మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి దీపం పథకం క్రింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ నిది కింద 18 సంవత్సరాల నిండినవా ప్రతి స్త్రీకి 1500 చొప్పున ప్రతినెల అకౌంట్‌లో జమచేయడం,ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీ 15 వేల రూపాయలు తల్లికి వందనం కింద జమాచేయడం,అన్నదాత పథకం క్రింద రైతులకు సంవత్సరానికి 20 వేల రూపాయలు రైతుల అకౌంట్ కు జమచేయడం జరుగుతుంది అని పథకాలు వివరించారు.నేను రెండు సార్లు ఓడిపోయిన ఒక్కసారి నన్ను కూడా గెలిపించండి అని కోరడమైనది.కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ



అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, ఏరువ పాపిరెడ్డి,ఆవుల వెంకారెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, నాగ శివారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నంద్యాల సుబ్బయ్య వీరయ్య,జలీల్,ఫరూఖ్ ,వెంకటయ్య,పుల్లయ్య నాయుడు,గోవిందు సుబ్బయ్య,బండివెంకటేష్,సుబ్బిరెడ్డి,శివారెడ్డి,అచ్చుకట్లజిలాన్,పిచ్చి నాయుడు, షమీ,సుబ్బారెడ్డి,రమణ,మల్లిఖార్జున రెడ్డి,కృష్ణారెడ్డి,బుజ్జిరెడ్డి, వెంకటరామిరెడ్డి, హరినాథ్‌రెడ్డి,శ్రీరాములరెడ్డి,రవికుమార్ యాదవ్, రవీంద్రారెడ్డి,తొట్టె రాము, సర్పంచ్ వెంకట సుబ్బయ్య,శ్రీనివాసులు,కిషోర్ రెడ్డితో పాటు తెలుగు దేశం పార్టీ నాయ కులు, కార్యకర్తలు, జనసేన నాయకులు, పాల్గొనడం జరిగింది.

## వైభవంగా అక్కదేవతల విగ్రహ ప్రతిష్ట



**కలికిరి మేజర్‌న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని పాలెం కురవపల్లి సమీపాన అక్కదేవతల విగ్రహప్రతిష్ట ను బండి మురళి గౌడ్ తనసొంత నిధులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన కాలం నుంచి శివరాత్రి నెలలో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజ లు నిర్వహించే అక్కదేవతల కు గుడి, విగ్రహాలు భక్తులకు అందుబాటులో లేనందున, తన సొంత నిధులతో అమ్మవారి విగ్రహాలు చేయించి ప్రతిష్ట చేయించడం అదృష్టంగా, మహా భాగ్యంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా విగ్రహాలకు పూజలు నిర్వ హించి ఊరేగింపుగా వెళ్లి శుక్రవారం ఉదయాన విగ్రహాల ప్రతిష్ట చేయించినట్లు తెలిపారు. అభిషేకాలు, విగ్రహ ప్రతిష్ట అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పూజారి బీరంగి తిమ్మయ్య, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం

### భోజన విరామ సమయంలో నిరసన తెలియజేసిన ప్రభుత్వ ఉద్యోగులు - 27న చలో విజయవాడ , ఏపీ జేఏసీ ఉమ్మడి వైస్సార్ కడప జిల్లా నాయకుల పిలుపు

**కడప సిటీ మేజర్ న్యూస్ :** ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చొరవ తీసుకోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వ మొండి వైఖరి కి నిరసనగా ఈ నెల 14 నుంచి ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమని ఏపీ జేఏసీ వైస్సార్ కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీ నివాసులు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా ఎస్టీయూ నాయకులు ఇలియాస్ తదితరులు మాట్లాడుతూ. గత నాలుగున్నర ఏళ్లుగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు ప్రభుత్వానికి ఎంతగా సహకరిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి సరైన స్పందన లేకపోవటం తో పోరుబాట పట్టక తప్పలేదని అన్నారు. పి ఆర్ సి లో లో 30 శాతం ఐఆర్ ను వెంటనే ప్రకటించాలని కోరారు.సిపిఎస్ జిపిఎస్ లను రద్దు చేసి వెంటనే ఓ పి ఎస్ ను అమలు చేయాలని తెలిపారు.పెండింగ్ లో ఉన్న రెండు డి ఎ లు వెంటనే విడుదల చెయ్యాలని ,పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ 70-75 ఏళ్ల మధ్య వయసున్న వారికి 10%, 75-80 వారికి 15% మంజూరు చేయాలనీ కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చెయ్యాలని ,. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి మరియు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.అన్ని నెట్వర్క్ ఆసుపత్రిల లో ఈ హెచ్ ఎస్ కార్డ్ ద్వారా పూర్తి నగదు రహిత వైద్యం అందించాలని తెలిపారు.. ఉపా ధ్యాయ నియమకాలలో ప్రవేశ తలపెట్టిన అప్రెంటిషిప్ ను రద్దు చెయ్యాలని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, గురుకులాలు, సొసైటీ లు, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలని తెలిపారు.రాష్ట్ర పిలుపు మేరకు 14న తాలూకా, జిల్లాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన మరియు తాసిల్దార్ / ఆర్డీవో/ కలెక్టర్లకు మెమోరాండం అందచేయుట.15, 16 - మధ్యాహ్న భోజన సమయంలో నిరసన వ్యక్తం చేయుట.17-తాలూకా స్థాయిలో ర్యాలీ మరియు ధర్నా చేయుట.20 జిల్లా కేంద్రాలలో ర్యాలీ మరియు ధర్నా.21నుండి 24 వరకు రాష్ట్ర నాయకులు జిల్లాలు తిరుగుతూ ఉద్యమ కార్యాచరణను ఉధృతం చేయుట. 27వ ఛలో అసెంబ్లీఈ కార్యక్రమంలో నాయ కులు జిల్లా నాయకులు తిమారెడ్డి, నిత్య పూజయ్య, ఇరిగేషన్ యన్జి వో అసోసియేషన్ జిల్లా ఉపా అధ్యక్షులు డి.శ్రీ నివాసులు, సెక్రల్చర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వెంకటరమ రాజు, జోనల్ సెక్రటరీ రాజగోపాల్ రెడ్డి,వేటోర్నరీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యన్ . రాజశేఖర్, అగ్రికల్చర్ అసోసియేషన్ రాష్ట్ర సహా ధ్యక్షులు నాగార్జున, నర్సింగ్ అసోసియేషన్ నాయకులు గౌరీ, జోతి,మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి. రామసుబ్బారెడ్డి, జిల్లా యన్. జి. వో నాయకులు, టీ. శ్రీ నివాసులు ,నరేంద్ర, బాల పులయ్య,సిటీ కార్య దర్శి సైలేశ్వర్ రె,డ్డి, పద్మనాబ రావు,సిటీ మహిళా కన్వీనర్ ఏ. కె. పద్మజ, జిల్లా పెన్షనర్ల అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షులు రాధకృష్ణ,సుబ్బ కృష్ణ పాలొగొన్నారు ఇరిగేషన్ యన్ జి వో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీ నివాసులు, సెక్రల్చర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వెంకట రమరాజు, జోనల్ సెక్రటరీవేటోర్నరీ అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి యన్ . రాజశేఖర్, రాజగోపాలరెడ్డి, అగ్రికల్చర్ అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు నాగార్జున, నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర నాయ కులు గౌరీ, జోతి,మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి. రామసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు




# కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి పనిచేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి

### రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి - ఆహార పదార్థాలలో జిఎస్టిని ఉపసంహరించుకోవాలి
### పట్టణాల్లో కూడా ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసి 600 రూపాయలు కూలి ఇవ్వాలి
### కడప జిల్లాలో సెల్ ఆధ్వర్యంలో నిర్మించాలిలి ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్




**బద్వేల్ మేజర్న్యూస్ :** దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్ నిర్వహించాలని పరిశ్రమల అన్నిటిలో కార్మిక సమ్మె జరపాలని నిర్ణయించాయి అన్ని రైతు సంఘాలు కార్మిక సంఘాలు అసోసియేషన్లు ఫెడరేషన్లు వినియోగదారుల సంఘాలు ప్రతి సంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి యువజన మహిళ సాంస్కృతిక సంఘాలు గ్రామీణ బంద్ ను పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కే శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా మోసగిస్తుందన్నారు వ్యవసాయం పరిశ్రమలు గనులు విద్యుత్ అడవి సంపదలను రవాణా బ్యాంకు లు ఎల్ఐసి తదితర సంస్థలన్నిటిని ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించి నాలుగు కార్మిక కోడ్లను తెచ్చింది రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దుచేసి మరొక రూపంలో వాటిని అమలు పరుస్తుంది విద్యుత్ చట్ట సవరణ బిల్లు పార్లమెంట్ ముందు పెట్టింది కార్పొట్ కంపెనీలకు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం సామాన్య ప్రజల నిత్యసర వస్తువులన్నింటిపైన జీఎస్టీ పేరుతో పన్నులు పెంచింది గత 10 సంవత్సరాలలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలవల్లఆదానిఅంబానీలు ప్రపంచ కుబేరులుగా జాబితాలో చేరారు అన్నారు పేద రైతులు కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు 1,50,000 మంది చనిపోయారన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మన రాష్ట్రానికి మరింత ద్రోహం చేసింది రాష్ట్రానికి ప్రత్యేక హొదా నిరాకరించింది వెనుకబడిన రాయలసీమ ఉత్తరాంధ్ర జిల్లాలకు ఇవ్వాల్సిన ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయడం లేదు జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం నిర్వసితుల నష్టపరిహారం పురావాస0 తనకు సంబంధం లేదంటుంది రైల్వే జోన్ విగనామం పెట్టింది కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీని ఇవ్వకపోగా తెలుగు ప్రజలుపోరాడిసాధించుకున్నవిశాఖ ఉక్కు ఫ్యాక్టరీని అమ్మకానికి పెట్టింది రాజధాని నిర్మాణానికి పట్టిన మట్టితో సరిపెట్టింది కృష్ణా జలాలు పంపిణీలో రాష్ట్రానికి ద్రోహం తలపెట్టిందని, అసంఘటిత కార్మికులం దరికీ ఒక శాశ్వత సమగ్ర చట్టం చేయాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి పనిచేస్తున్న కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని రైతులకు పెట్టుబడు ధర కల్పించాలని కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కుపరిశ్రమ నిర్మిస్తామని చెప్పినటువంటి కేంద్ర ప్రభుత్వం ఆ విధంగా ఆలోచన చేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్ర మంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పట్టణ అధ్యక్షులు షరీఫ్ కార్యదర్శి జి నాగార్జున బద్వేల్ రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ఓబుల్రెడ్డి బాల గురవయ్య రమణారెడ్డి జనేయులు ముస్తఫా ఇమ్మానీలు సురేంద్ర రాజు మహేష్ నరసింహ బ్రహ్మయ్య సిఐటియు నాయకులు పీసీ కొండయ్య రాజగోపాల్ బ్రహ్మయ్య శ్రీనివాసులు మల్లికార్జున శంకర్ జి వెంకటరమణ బాబయ్య గంప సుబ్బరాయుడు .సుబ్బారాయుడు ఐద్వా నాయకురాల్లో మోక్షమ్మ బాలమ్మ నాగలక్ష్మీ కైరున్ బి సబ్బ లక్షుమ్మా ,ఫాతిమా విద్యుత్ నాయకులు ప్రవీణ్ రవి అవాజ్ పట్టణ కార్యదర్శి అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు

# ప్రజా కార్మిక రైతు వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ భారత్ బంద్ విజయవంతం

**కలసపాడు మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన కలసపాడు లోని ఆర్ టీ సీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు అంగన్వాడి ఉపాధి కూలీలు బేల్దారులు రైతులు అందరు బంద్ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా జరిగిన సమావేశంలో డిమాండ్స్ సమస్యల పైన అంగన్వాడీలకు 26,000 ఇవ్వాలని అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలి కార్మిక చట్టాలను 44 చట్టాలు నీ ఉపసరించాలని నిత్యవసర ధరలను తగ్గించాలని కార్మిక చట్టాలు 8 గంటల పని 12 గంటలకు పెంచిన దాని తగ్గించాలి ఉపాధి కూలీలకు 200 రోజులు పని దినాలు పెంచాలి వేతనం రూ 600 పెంచాలని రెండు పూటల పని ఆన్లైన్ మాస్టారు రద్దు చేయాలి బేల్దారులకు వారి హక్కులు కల్పించాలి ఓడగొట్టి పెట్టుబడిదారులకు పెద్దపీట వేస్తున్నారు బిజెపి ప్రభుత్వం మనకు బానిస బతుకులు చేస్తూ బందిపోట్లుగా వస్తున్నారాని, కార్పొరేటర్లు కట్టబెడుతున్నారు అలాగే కార్మిక చట్టాలు కూడా కాలరాస్తున్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సగిలి గురయ్య ఏఐటియుసి జిల్లాకన్వీనర్ గుడిమే సునీల్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సిఐటియు జిల్లా సభ్యురాలు విజయమ్మ కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు ప్రవీణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి సుదర్శన్, బేల్దారుల సంఘం నాయకుడు పేరయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వ్యవసాయ కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు హుస్సేన్ పేరా సల్మాన్ చిన్నప్ప దళిత పోరాట సంఘం సగిలి రాయప్ప డి.ఎస్.పి.ఎస్ మహమ్మద్ భాష నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ సత్యమ్మ తల్లి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముక్కా వరలక్ష్మి

**రైల్వే కోడూరు మేజర్న్యూస్ :** రైల్వే కోడూరు మండలం అనంత రాజుపేటలో ధర్మ సూపర్ మార్కెట్ అధినేత రాకాసి ధర్మా రెడ్డి ఆహ్వానం అనుసరించి అనంతరాజుపేటలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ సత్యమ్మ తల్లి సాటింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముక్కా రుపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత, తెలుగుదేశం నాయకులు ముక్కా రుపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి విచ్చేసారు.అనంతరం ఆమె సత్యమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాకాసి సునీల్ రెడ్డి, రాకాసి శ్రీనివాసులు రెడ్డి, శేఖర్ రెడ్డి, నారపరెడ్డి రాజ రెడ్డి ,బత్తిన వేణుగోపాల్ రెడ్డి ముక్కా వారిపల్లి సర్పంచ్ ఆరవ శ్రీధర్ తేజ రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# అచ్చన్నాయుడుని కలిసిన యువ నాయకులు రాటకొండ విష్ణువర్ధన్ రెడ్డి

**మదనపల్లె,మేజర్న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షులు కింజారపు అచ్చన్నాయుడుని అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన తెలుగు యువత రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు రాటకొండ విష్ణువర్ధన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు.ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అచ్చన్నాయుడు తనను ఎంతో ఆప్యాయంగా పలకరించాన్నారు.నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ కార్యక్రమాలపై ఆరా తీశారన్నారు.నియోజకవర్గంలో ప్రజలతో రాటకొండ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని,తాము నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాల గురించి వివరించడం జరిగిందన్నారు.ఇందుకు ఆయన ప్రశంసిస్తూ పార్టీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయాలని,జనసేన పార్టీతో కలిసి ఎన్నికల సమరానికి సమాయత్తం కావాలని సూచించారన్నారు.అందరూ కలిసికట్టుగా పనిచేసి మదనపల్లి నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారన్నారు.ఆయన సూచనలు,సలహాలు రాజకీయంగా తనకు ఎంతో దోహదపడతాయని విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు.



# సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



– రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా – జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

– నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలి

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా కలెక్టర్లను, జిల్లా ఎస్పీలను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్పీలతో సార్వత్రిక ఎన్నికలు–2024 కు సంసిద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఓటర్ల జాబితాకు సంబంధించి ఫార్మ్ 6 7 8 తదితర ఫారంలలో ఏవైనా పెండింగ్లో ఉంటే వాటిపై త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధులకు కేటాయించబడిన అధికారులకు తగిన శిక్షణ ఇవ్వాలని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలను ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఎస్పీ లతో మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపల కీలకమైన ప్రదేశాలలో చెక్పోస్టులను ఏర్పాటు చేసుకొని ఎన్నికలలో మద్యం నగదులను అరికట్టాలన్నారు. ఎన్నికలకు కేటాయించబడిన పోలీస్ అధికారులకు తగిన శిక్షణ ఇవ్వాలని, ఎన్నికలకు తగినంత సిబ్బంది ఉండేలా చూసుకోవాలని, తగినంత సిబ్బంది లేకపోతే తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సి-విజిల్, సువిధ లాంటి మొబైల్ యాపులపై ఎన్నికలకు కేటాయించబడిన సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ నోడల్ అధికారులు ఎన్నికల ప్రక్రియకు పూర్తిస్థాయిలో సన్నద్ధం అవ్వాలని, వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పీ రాజకమల్, డిఆర్ఓ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




# వైసిపిని వీడి టిడిపిలోకి 150 కుటుంబాలు చేరిక



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలంలోని ముత్తుకూరు గ్రామపంచాయతీ లోని ముత్తుకూరు, బోడిశెట్టిపల్లె గ్రామాల కు చెందిన సుమారు 150 కుటుంబాలు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు పొన్నువోలు సులోచన, పొన్నూరు విష్ణువర్ధన్ రెడ్డి, బొమ్మిరెడ్డి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ నరసింహులు, మాజీ కోఆప్షన్ సభ్యులు అక్బర్ బాషా, బ్రహ్మయ్య, తదితరులకు బద్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ , యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి లు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనం తరం యువ నాయకుడు రితీష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సుముచిత స్థానం కల్పిస్తామని పాతవారితో సమానంగా చూస్తానని హామీ ఇచ్చారు. పాదయాత్ర కార్యక్రమం చేసేట ప్పుడు అట్లూరు మండలం బద్వేల్ నియోజకవర్గ ప్రాంతాల్లో తిరిగినప్పుడు ఇక్కడ రైతన్న పడ్డ కష్టాలను స్వయంగా చూసి తెలుసుకున్నానని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సోమశిల వెనుక జలాలు బద్వేల్ పెద్ద చెరువుకు తీసుకువచ్చి నాలుగు మండలాలకు సాగు, తాగునీటిని ఇవ్వగలిగితే కష్టాలు తీరుతాయిన్నారు, అలాగే సోమశిల ముంపు వాసులకు నష్టపరిహారం విషయమై అధికారంలోకి రాగానే పరిహారం ఇచ్చి తీరుతామన్నారు. వేములూరు బ్రిడ్జి ని హై లెవెవల్ నూతన బ్రిడ్జిని నిర్మిస్తామని, అలాగే ఇళ్లు లేని పేదలకు స్థలాలు, భూమి లేని పేద వారికి భూమినీ ఇస్తామన్నారు ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన వంద రోజుల్లో చెప్పిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామన్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి బొజ్జ రోషన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలనీ ఆయన కోరారు. ఈ సందర్భంగా బద్వేల్ మాజీ శాసనసభ్యులు విజయమ్మ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని , ఇష్టారాజ్యంగా ప్రజలపై అనేక విధాలుగా అధిక పన్నులు వేస్తున్నారనీ , అభివృద్ధివృద్ధి లేని రాష్ట్రం గా తయారయ్యిందని , నకిలీ మద్యంతో కూలి నాలి చేసుకునే ప్రజలతో చలగాటమాడు తున్నారన్నారు కనుక ఈసైకో ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలనీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో బద్వేల్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బొజ్జరోసన్నను ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు అలాగే రాబోయే ఎలక్షన్ లో ప్రతి ఒక్కరూ కూడా టిడిపికి ఓటు వేసి చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, టీడీపి సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, మండల పరిశీల కులు శివయ్య స్వామి, కళాశాల ఏవో సుధాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ఋషికేశవ, పాటురు. రాధాకృష్ణారెడ్డి, మద్దికపుల్లారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, కొల్లు వెంకటసుబ్బారెడ్డి, టిడిపి యువ నాయకులు , కొమ్మూరు గురు ప్రసాద్‌రెడ్డి,ఉపతిరామకృష్ణారెడ్డి, ఉపతిసుబ్బారెడ్డి, తెలుగుయువతనాయకులు జై కృష్ణారెడ్డి, గంగిరెడ్డి, బోవిల్ల నరసింహారెడ్డి, యువ నాయకుడు బొవిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి, మస్తానయ్య , నర్సారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పొత్తపి నరసింహ , మాజీ సర్పంచ్ పోలు బోయిన కుప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక - కర్షక కదనానికి కడప కరచాలనం



– పోరాటానికి మద్దతుగా బీమా ఉద్యోగుల ప్రదర్శన

– రైతుల, కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

– బీమా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి

**కడప సిటీ మేజర్ న్యూస్ :** కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించి రైతులను, ఆదుకోవాలని, కనీస వేతనం చెల్లించి కార్మికులను, ఇన్సూరెన్స్ ప్రీమియంలపై, ఆహార పదార్థాలపై, ప్రాణాధార మందులపై జిఎస్టి తొలగించి ప్రజలను ఆదుకోవాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం లికడప డివిజన్ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డిలి డిమాండ్ చేశారు. డివిజన్ అధ్యక్షులు అవధానం శ్రీనివాస్‌లి ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలో ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్న డిమాండ్లపై భారత రైతాంగం మళ్లీ పోరాటం చేయాల్సి రావడం బాధాకరమన్నారు. 65% జనాభా ఆధారపడ్డ, జిడిపికి 19 శాతంవాటా అందిస్తున్న రైతాంగానికి చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పించాలని, రుణమాఫీ చేయాలని అన్నారు. కార్మికులకు 26 వేల కనీస వేతనం ఇవ్వాలని, జిడిపికి 50 శాతం అందిస్తున్న అసంఘటిత కార్మికుల్లో 94% మందికి సామాజిక భద్రత సౌకర్యాలు లేవని, కల్పించాలని డిమాండ్ చేశారు. జీవిత బీమా ప్రీమియంలపై, ఆహార పదార్థాలపై, ప్రాణదార మందులపై జీఎస్టీ తొలగించాలనిఅన్నారు. బీమాసిబ్బందికి న్యాయమైన వేతన సవరణ, పాత పెన్షన్‌స్కీముపునరుద్ధరించాలనికోరారు. ఈప్రదర్శనలో యూనియన్ నేతలువారిజాతమ్మ,అయ్యవార్‌రెడ్డి,అమీనా పర్వీన్, శ్రీవాణి, కుమార్, అప్పయ్య, వసుప్రద, లీలాలక్ష్మి, నరసయ్య,రఘు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ఫ్రూటు జింక ముందు ఊదు..
# పాలకొండ్రాయుడు ముందు కాదులి

–మాజీ ఎంపీ, ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు



**రాయచోటి,మేజర్ న్యూస్:**'ఫ్రూటు జింక ముందు ఊదుపాలకొండ్రాయుడు ముందు కాదు' అంటూ మాజీ ఎమ్మెల్యే, ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడు తన చూపులతోనే చెప్పకనే చెప్పేసాడు. చాలాకాలం తర్వాత టిడిపి సింహం సుగవాసి పాలకొండ్రాయుడు టిడిపి ప్రధాన కార్యకర్తల, అభిమానుల కోరిక మేరకు శుక్రవారం. గాంధీ బజార్, నవరంగ్ సర్కిల్లోని ఫాదర్ హుస్సేన్ బంగారు షాప్ కు విచ్చేసిన సందర్భంగా ఆయనకు టిడిపి అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి బాణాసంచానని పేల్చి మిఠాయిలు కార్యకర్తలకు పంచిపెట్టారు. పెద్దాయన రాకతో తమ అభిమానాన్ని చాటి చెబుతూ ముస్లిం సోదరులందరూ కలిసి నమస్కరించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని జరగబోవు రాజకీయ విషయాల గురించి చర్చించడం కూడా జరిగింది. పెద్ద సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు తెలుగుదేశం నాయకులు తదితరులు కలిసి తమ సంతోషాన్ని, అభిమానాన్ని, గతంలో ఆయన చేసిన సహాయ సహకారాలను గుర్తుచేసుకునిపాలకొండ్రాయుడువద్దసంతోషాన్నివ్యక్తపరిచారు. టిడిపిప్రధాన కార్యకర్తలుఇర్షాద్,ఖాదర్‌హుసేన్,ఖాదర్ బాస్,పాల్గొన్నారు.

# వికలాంగునికి రితిష్ రెడ్డి హామీ

**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం లోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన చల్లా వెంకటపతి అనే వ్యక్తి పుట్టుకతోనే తోనే వికలాంగుడు అయినా కూడా ఆయన మనోస్థైర్యంతో చదువుకున్నాడు అతనికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి సదరం సర్టిఫికెట్ ఉంది అందులో 90% ఉంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వికలాంగులకు ఇస్తున్నటువంటి స్కూటీల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నాడు, అర్హత ఉన్నా కూడా అతనికి స్కూటీ మంజూరు చేయలేదనీ అతడు పలుదపాలుగా ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి అధికారులకు విన్నవించుకున్నా కూడా అధికారులు స్పందించకపోవడం దారుణమని అతనిని చూసిన ప్రజలంతా కూడా అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, శుక్రవారం ముత్తుకూరులో జరిగిన కార్యక్రమానికి బద్వేల్ యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి హాజరైన సందర్భంలో ఆ వికలాంగున్ని స్థానిక టిడిపి నేత పాటూరు రాధాకృష్ణారెడ్డి రితీష్ కుమార్ రెడ్డి వద్దకు ఆ వికలాంగున్ని తీసుకువెళ్లి సమస్యను తెలియపరిచారు అన్ని అర్హతలు ఉన్నా కూడా ప్రభుత్వం నాకు స్కూటీ ఇవ్వలేదని తెలిపాడు వికలాంగుడు చెప్పినవన్నీ విన్న రితీష్ కుమార్ రెడ్డి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబునాయుడు గెలిచి తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీకు తప్పకుండా న్యాయం చేస్తామని ఆ వికలాంగునికి హామీ ఇచ్చారనీ వికలాంగుడు చల్ల వెంకటపతి తెలిపారు

